# మేకార్తి దినపత్రిక

PRGI NO: TGTEL/25/A2356

సోమవారం 23-03-2026 | పేజీలు : 6 | వెల రు : 4/- | సంపుటి : 1 సంచిక : 199 | WWW.MEKARTHI DINAPATRIKA.COM



జర్నలిస్టులకు ఆహ్వానం

నూతనంగా ప్రారంభించిన మేకార్తి దినపత్రిక పత్రికలో

అన్ని జిల్లాలలో స్టాఫర్లుగా,మండలాల్లో విలేకర్లుగా పనిచేయుటకు

జర్నలిస్టులు కావలెను

సంప్రదించాల్సిన నెంబర్స్

9014726022,6302041083


## ఇరాన్‌పై యుద్ధానికి భారత్‌ను సాయం

# కోరినట్లు కథనాలు..

## స్పందించిన కేంద్రం



పశ్చిమాసియాలో యుద్ధ తీవ్రత రోజురోజుకూ తీవ్రమవుతోంది. ఈ నేపథ్యంలోనే ఇరాన్‌ను ఎదుర్కొనేందుకు అమెరికా.. భారత్ నుంచి సైనిక సాయం కోరినట్లు ఇటీవల సామాజిక మాధ్యమాల్లో జోరుగా ప్రచారం జరుగుతోంది. దీనిపై విదేశీ వ్యవహారాల మంత్రిత్వశాఖ స్పందిస్తూ.. ఇవి పూర్తిగా నిరాధారమైన వార్తలంటూ కొట్టిపారేసింది.పశ్చిమ భారత్ నుంచి ఇరాన్‌పై దాడులు చేసేందుకు వీలుగా మిలిటరీ స్థావరాలను వినియోగించుకుంటామని అమెరికాఅడిగినట్లు ఆ వార్తల సారాంశం. ఇందుకు సంబంధించి కొన్ని ఆంగ్ల మీడియాల్లోనూ కథనాలు రావడంతో విదేశాంగ శాఖ తమ ఫ్యాక్ట్‌చెక్‌లో స్పందించింది. "ఇలాంటి అసత్య వార్తలను నమ్మవద్దు. నిరాధారమైన, కల్పిత విషయాలపై జాగ్రత్తగా ఉండాలని ప్రజలను కోరుతున్నాం" అంటూ పోస్ట్ చేసింది.

పశ్చిమాసియా ఉద్రిక్తతల వేళ గతంలోనూ భారత్‌పై పలుమార్లు అసత్య ప్రచారం జరిగిన సంగతి తెలిసిందే. ఇటీవల ఇరాన్ యుద్ధ నౌక ఐరిస్ దేనా-75పై అమెరికా జలాంతర్గామితో దాడి చేసి ముంచేసింది. ఆ సమయంలోనూ భారత పోర్టులను అమెరికా ఉపయోగించుకుంటోందన్న వార్తలు వచ్చాయి. వాటిని విదేశాంగ శాఖ తీవ్రంగా ఖండించింది. అవన్నీ తప్పుడు వార్తలే అంటూ తేల్చిచెప్పింది.

2లో..

# యుద్ధం విరమించే

## ఆలోచనలో ఉన్నాం

- ఇరాన్‌పై యుద్ధంలో తుది దశకు చేరుకున్నాం
- సైనిక చర్యలను తగ్గించే విషయం పరిశీలిస్తున్నాం
- ట్రూత్ సోషల్ మీడియాలో ట్రంప్ పోస్ట్
- ఇరాన్ చమురు అమ్మకాలపై ఆంక్షలు ఎత్తివేత

యుద్ధంపై ప్రపంచవ్యాప్తంగా వ్యతిరేకత మొదలయ్యింది. ఆయిల్ , గ్యాస్ నిల్వలు తగ్గడం, రవాణా ఆగిపోవడంతో ప్రపంచ దేశాల ఆర్థిక స్థితిపై తీవ్ర ప్రభావం చూపుతోంది. ఈ క్రమంలో యుద్ధం ఆగాలని అంతా కోరుకుంటున్నారు. పశ్చిమాసియాలో కొనసాగుతోన్న యుద్ధ జ్వాలలపై ప్రపంచవ్యాప్తంగా ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఈక్రమంలో ఇరాన్‌తో యుద్ధం ముగించే విషయంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక ప్రకటన చేశారు. ఇరాన్‌పై సైనిక చర్యను క్రమంగా తగ్గించే విషయాన్ని పరిశీలిస్తున్నట్లు తెలిపారు. అయితే, కాల్పుల విరమణకు మాత్రం తాను సిద్ధంగా లేనని పేర్కొనడం గమనార్హం. ఇరాన్‌పై సాధించిన సైనిక విజయాలను వివరిస్తూ ట్రూత్ సోషల్ వేదికగా ట్రంప్ ఒక పోస్టు పెట్టారు. ఇరాన్‌పై మా లక్ష్యాలను చేరుకోవడానికి చాలా దగ్గరగా ఉన్నామన్నారు. మా సైనిక చర్యను ముగించే విషయంపై



ఈ సందర్భంగా ఆ దేశ క్షిపణి సామర్థ్యాలను, వైమానిక, నావికా వ్యవస్థలను పూర్తిగా ధ్వంసం చేసినట్లు తెలిపారు. ఆ దేశం మరోసారి అణ్వాయుధాలను తయారుచేయకుండా అమెరికా చూసుకుంటుందన్నారు. ఒకవేళ అలాంటి పరిస్థితి వస్తే.. తాము తగినవిధంగా స్పందిస్తామని హెచ్చరించారు. ఇక, అమెరికా దాని మిత్ర దేశాలకు భద్రత కల్పించిందని ట్రంప్ అన్నారు. 'ఇజ్రాయెల్, సౌదీ అరేబియా, ఖతార్, యూఏఈ, బహ్రెయిన్, కువైట్ సహా పశ్చిమాసియాలోని మిత్ర దేశాలకు అత్యున్నత స్థాయిలో రక్షణ కల్పిస్తున్నాం' అని రాసుకొచ్చారు. ఈ సందర్భంగా హార్మూజ్ జలసంధి గురించి కూడా ట్రంప్ కీలక ప్రకటన చేశారు. దీనిపై ఆధారపడిన దేశాలు నౌకల సురక్షిత ప్రయాణానికి బాధ్యత తీసుకోవాలని పిలుపునిచ్చారు.

2లో..

# రంజాన్ వేడుకలు..

## భక్తిశ్రద్ధలతో ముస్లింల ప్రార్థనలు

తెలుగు రాష్ట్రాల్లోని ముస్లిం సోదరులు రంజాన్ పర్వదినాన్ని ఘనంగా నిర్వహించారు. ఈద్గాల వద్దకు చేరుకొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఒకరికొకరు ఆలింగనం చేసుకుంటూ ఆప్యాయంగా రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.



## ఆధ్యాత్మిక కేంద్రాలుగా టిటిడి ఆలయాలు

- తిరుమల పవిత్రతకు భంగం వాటిల్లకుండా కఠిన చర్యలు
- కాలుష్య రహితంగా తిరుమల క్షేత్రం అభివృద్ధి
- అధికారులకు సిఎం చంద్రబాబు సూచనలు



2లో..

# ఆయిల్ పామ్ ఫ్యాక్టరీకి

## నేడు సిఎం రేవంత్ ప్రారంభం

భారీగా ఏర్పాట్లు చేసిన వ్యవసాయాధికారులు

రైతుబంధు నిధులను కూడా విడుదల చేయనున్న సిఎం

సిఎం రాకతో నర్మెట్టలో భారీగా బందోబస్తు..ఏర్పాట్లు



సిద్దిపేట జిల్లాలోని నర్మెట్ట వద్ద నిర్మించిన ఆధునిక ఆయిల్ పామ్ ప్రాసెసింగ్ ఫ్యాక్టరీ ప్రారంభం తెలంగాణ వ్యవసాయ రంగంలో ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలవబోతోంది. సుమారు రూ.300 కోట్ల వ్యయంతో నిర్మించిన ఈ ఫ్యాక్టరీ రాష్ట్రంలో ఆయిల్ పామ్ సాగుకు కొత్త ఊపును ఇవ్వనుంది. మార్చి 22న ఆదివారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా ఈ ఫ్యాక్టరీ ప్రారంభం కానుంది. 2లో..



## ఆరు గ్యారంటీల్లో అరగ్యారంటీ అయినా అమలైందా?: కేటీఆర్



2లో..

- అమలుపై విమర్శ: కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలోని 4 కోట్ల మంది ప్రజలను మోసం చేసిందని, ఆరు గ్యారంటీల్లో ఇప్పటివరకు అర గ్యారంటీ కూడా అమలు కాలేదని కేటీఆర్ ఆరోపించారు.
- మాయమైన సంతకం: రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన రోజునే 'అభయహస్తం' ఫైలుపై తొలి సంతకం చేశారని, కానీ ఇప్పుడు ఆ దస్త్రం ఎక్కడా కనిపించడం లేదని ఎద్దేవా చేశారు.

## పశు పోషకులకు

# ఊరట

- రుసుములపై సడలింపులు జారీ
- మంత్రి అచ్చన్నాయుడు వెల్లడి



2లో..

## ప్రతి 45 రోజులకు ఒక

# ఎయిర్‌పోర్ట్ :



2లో..

## ఫుడ్ సేఫ్టీలో అత్యాధునిక పరిశోధన శాల

### అక్రిడిటేషన్ వచ్చాక పూర్తిస్థాయి పరీక్షలు

### వెల్లడించిన ఏపీ మంత్రి సత్యకుమార్

కొద్దికాలం వ్యవధిలోనే తిరుమలలో ఫుడ్ సేఫ్టీ పరిశోధన శాలను ప్రారంభించామని వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ తెలిపారు. ఈ పరిశోధనశాలలో అనేక పరీక్షలు చేసే యంత్రాలు అందుబాటులో ఉన్నాయని స్పష్టం చేశారు. పాలు, నెయ్యి, నూనెతో పాటు ముడి సరుకుల నాణ్యతను పరీక్షించవచ్చని చెప్పుకొచ్చారు.

2లో..



# శ్రమ ఎవరిది ?

## శిలాఫలకాలు ఎవరివి

- ముందుచూపుతోనే సిద్దిపేట జిల్లా నర్మెట్టలో ఆయిల్ పామ్ ఫ్యాక్టరీకి ప్రణాళికలు వేశామని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు.



సిద్దిపేట టౌన్: ముందుచూపుతోనే సిద్దిపేట జిల్లా నర్మెట్టలో ఆయిల్ పామ్ ఫ్యాక్టరీకి ప్రణాళికలు వేశామని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. వసతులన్నీ సమకూర్చింది బీఆర్ఎస్ ప్రభుత్వమైతే.. కాంగ్రెస్ ప్రభుత్వం శంకుస్థాపనలు చేసిందన్నారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఆయుష్ ఆస్పత్రులను కూడా బీఆర్ఎస్ ప్రభుత్వమే ఏర్పాటు చేసిందన్నారు.

2లో..

# సంపాదకీయం

## ఓటుహక్కు లేనివారుగా పౌరులు!

భారత గణతంత్ర రాజ్యం ఆవిర్భవించిన తరువాత ఇంచుమించు మొదటి నాలుగు దశాబ్దాల పాటు భారత ఎన్నికల సంఘం (ఈసీఐ) అనే రాజ్యాంగ సంస్థ ఉనికి గురించి చాలామంది భారతీయులకు తెలియనే తెలియదు. భారత రాజ్యాంగంలోని 15వ విభాగం (ఎన్నికలు) లోని నిబంధనల గురించి తెలిసిన వారూ బహు తక్కువ మందేనని అనడం సత్యదూరమేమీ కాదు. లోక్‌సభ, రాష్ట్ర శాసనసభలకు ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి ఎన్నికలు జరుగుతున్నాయి. ఎనలేని ఆనందోత్సాహాలతో ప్రజలు ఓటు వేస్తున్నారు. అయితే ఎన్నికల నియమ నిబంధనలు, పోలింగ్ ఏర్పాట్లు, సన్నాహాలకు సంబంధించిన విషయాలు, మరీ ముఖ్యంగా ఎన్నికల ఫలితాల ప్రకటనకు దారి తీసే ప్రక్రియ గురించి అవగాహన ఉన్నవారు చాలా తక్కువ మందే అనడంలో అత్యుక్తి లేదు.

ఓటర్ జాబితాలలో తమ పేరు ఉన్నవారందరూ ఓటు వేయగలుగుతారు. ఈ ప్రకారం కోట్లాది మంది ఓటు వేయడం జరుగుతోంది. అయితే అనేక లక్షల మంది ఓటు వేయలేక పోవడమూ జరుగుతోంది. ఒక నియోజకవర్గంలో ఏ పార్టీ అభ్యర్థి గెలిచినప్పటికీ ఆ నియోజకవర్గంలోని ఓటర్లు అందరూ ఆ అభ్యర్థిని తమ ప్రతినిధిగా అంగీకరించి తమ జీవన వ్యాపకాలలో నిమగ్నమవుతారు.

చెదురుమదురు హింసాత్మక సంఘటనలు, దొంగ ఓట్లు వేస్తున్నవారిని పట్టుకోవడం మినహా ఎన్నికలు చాలవరకు పెద్దగా ప్రాధాన్యం లేని సంఘటనలుగా మిగిలిపోతున్నాయి. ఈ ప్రశాంత పరిస్థితుల వెనుక చాలా అన్యాయాలు జరిగిపోతున్నాయి. చాలా మంది ప్రజల పేర్లను ఓటర్ జాబితాలలో చేర్చడం జరగడం లేదు. ఓటర్ జాబితాలలో ఉన్న చాలా మంది తమ ఓటుహక్కు వినియోగించుకోలేని పరిస్థితులు నెలకొనడం ప్రతి ఎన్నికల సందర్భంలోనూ పునరావృతమవుతూనే ఉంది. ఓటుహక్కు వినియోగించుకోలేక పోతున్న వారిలో దళితులు, గిరిజనులు, బలహీన వర్గాల వారు, మతపరమైన మైనారిటీలు అత్యధికంగా ఉంటున్నారు. ఓటుహక్కును వినియోగించుకోలేని పరిస్థితులపై పోలింగ్ రోజున, ఆ తరువాత కొన్ని దినాల వరకు ఆందోళనలు జరుగుతాయి. ఆ తరువాత అవి వాటికవే చల్లారిపోతాయి. ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) భారత ఎన్నికల సంఘానికి ప్రాతినిధ్యం వహిస్తారు. సీఈసీ సాధారణంగా ప్రముఖ సివిల్ సర్వెంట్ అయి ఉండడం కద్దు. అయితే ఆయన ప్రజల దృష్టికి పెద్దగా వచ్చే వ్యక్తికాదు. మౌనంగా తన విధులు నిర్వహించే అధికారి. సీఈసీ అరుదుగా మాత్రమే వివాదాల్లో చిక్కుకుంటారు. కోర్టుల చుట్టూ తిరగవలసిన తిప్పలూ ఆయనకు ఉండవు. రాజకీయ పక్షాలు చీలిపోయినప్పుడు, వివిధ పార్టీలకు ఎన్నికల చిహ్నాలు కేటాయించడంపై వివాదం రగుల్కొన్నప్పుడు మాత్రమే సీఈసీ వార్తల్లోకి రావడం పరిపాటి.

1990లో సీఈసీగా టిఎన్ శేషన్ నియమితులయ్యారు. రాజ్యాంగంలోని 15వ విభాగానికి ఆయన ఊపిరి పోశారు. రాజకీయ పక్షాలు, ఎన్నికలలో పోటీ చేస్తున్న అభ్యర్థులు చట్టాలను పాటించేలా ఆయన కట్టడి చేశారు. ఈసీఐకి అపరిమిత అధికారాలు ఉన్నాయన్న సత్యాన్ని ప్రజలకు ఆయన ఎరుక పరిచారు. ఎన్నికల వ్యవహారాలకు సంబంధించి సుప్రీం కోర్టులో ఈసీఐ తరఫున ఆయన పలు కేసులు దాఖలు చేశారు. సర్వోన్నత న్యాయస్థాన తీర్పులను అందరూ పాటించేలా నిష్కర్షగా వ్యవహరించారు. శేషన్ తన విధుల నిర్వహణలో నిష్ఠాబద్ధంగా తటస్థత పాటించేవారు. ఎవరి పట్ల అనుచిత ఆదరం చూపేవారు కాదు, ఎవరినీ నిష్కారణంగా అయిష్టపడేవారు కాదు. చండశాసనుడిగా వ్యవహరించి ప్రజల మదిలో అప్పటికీ ఇప్పటికీ ఎప్పటికీ నిలిచిపోయారు. ఆయన తరువాత సీఈసీలు అయిన జేఎమ్ లింగ్డో, టిఎస్ కృష్ణమూర్తి, నవీన్ చావ్లా, ఎస్‌వై ఖురేషి తమ విధులను నిష్పాక్షికంగా నిర్వహించి ప్రజల ప్రశంసలకు పాత్రులయ్యారు. అయితే గత దశకంలో సీఈసీ ప్రతిష్ఠ మసకబారడం ప్రారంభమయింది. సీఈసీలు వివాదాల్లో చిక్కుకోవడం ఆరంభమయింది. 2025--26లో ప్రారంభించిన ఓటర్ జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ(సర్) సీఈసీ తటస్థతను అప్రతిష్ఠ పాలు చేసింది. రాజ్యాంగంలోని అధికరణ 326 ఇలా పేర్కొంది: 'లోక్‌సభకు, రాష్ట్ర శాసనసభలకు ఓటుహక్కు విధానంపై ఆధారపడి ఎన్నికలు జరుగుతాయి. అనగా భారతీయులై ఉండి, నిర్దేశిత తేదీకి 18 సంవత్సరాలు నిండిన వారందరికీ ఓటుహక్కు ఉంటుంది. ఏ నిర్దిష్ట తేదీకి 18 సంవత్సరాలు నిండవలెనో లోక్‌సభ లేక శాసనసభ నిర్ణయిస్తుంది (సందర్భానుసారంగా). అయితే నిర్దిష్ట ప్రదేశంలో నివాసం ఉండక పోవటం, మానసిక అస్వస్థత, నేరాలు చేయుట, అవినీతి చట్ట వ్యతిరేక చర్యలు మొదలగు కారణాలపై ఈ రాజ్యాంగం కింద గానీ, లేక మరేదైనా శాసనం కింద గానీ ఓటర్లుగా అనర్హులైన వారికి ఓటర్లుగా నమోదయ్యే అర్హత ఉండదు.' వయోజన ఓటుహక్కు, పౌరుడు, ఓటరుగా నమోదయ్యే హక్కు అనే అంశాల గురించి ఈ నిబంధన నొక్కి చెప్పింది. మరింత సరళంగా చెప్పాలంటే వయోజనులు అందరినీ (ఈ దేశ పౌరులు కాకపోతే మినహా) ఓటర్ జాబితాలలో చేర్చాలని నిర్దేశించింది. సాధారణంగా తాజాగా సవరించిన ఓటర్ జాబితాలలో మొత్తం ఓటర్ల సంఖ్య సంబంధిత రాష్ట్ర వయోజన జనాభాకు ఇంచుమించు సరిసమానంగా ఉంటుంది. ప్రతి పది సంవత్సరాలకు జనాభా గణన నిర్వహిస్తే వయోజనుల సంఖ్య కచ్చితంగా తెలుస్తుంది. మన దేశంలో చివరి జనాభా గణన 2011లో జరిగింది. అయితే అత్యాధునిక గణాంక పద్ధతులను ఉపయోగించి జనాభా పెరుగుదలను అంచనా వేయవచ్చు. నిపుణులు ఆ పద్ధతులను ఉపయోగిస్తున్నారు. ఈ దృష్ట్యా తాజాగా సవరించిన ఓటర్ జాబితాలలో మొత్తం ఓటర్ల సంఖ్య ఒక రాష్ట్రంలోని వయోజన జనాభాకు సంబంధించిన అంచనాకు దాదాపుగా సమస్థాయిలో ఉండితీరాలి. అయితే 'సర్' అనంతర ఓటర్ జాబితాలు ఆశ్చర్యం గొలుపుతున్నాయి. అంతకు మించి అసంతృప్తికి కారణమవుతున్నాయి. 'సర్' అనంతర ఓటర్ జాబితాల్లోని ఓటర్ల సంఖ్య, సంబంధిత రాష్ట్రాలలోని వయోజన జనాభా అంచనాలకు మధ్య దిగ్భ్రాంతికరమైన వ్యత్యాసమున్నట్లు యోగేంద్రయాదవ్ నిరూపించారు. దీన్ని బట్టి 'సర్' సమ్మిళితంగా జరగలేదని, లక్షలాది వయోజన పౌరులను ఓటర్ జాబితాలలో చేర్చలేదని స్పష్టమయింది. 'సర్' ప్రక్రియ పూర్తయిన రాష్ట్రాలకు సంబంధించిన ఈ కింది గణాంకాలను చూడండి: ప్రతి రాష్ట్రం పేరు ఎదుట ఉన్న మొదటి సంఖ్య 'సర్'కు పూర్వం ఓటర్ల--వయోజన జనాభా మధ్య నిష్పత్తి కాగా రెండో సంఖ్య తుది ఓటర్ల సంఖ్య వయోజన జనాభా మధ్య నిష్పత్తి--(అంకెలు అన్నీ శాతాల్లో) బిహార్: 96.7 శాతం; 90.7 శాతం; ఛత్తీస్‌గఢ్: 99.5, 87.3; గుజరాత్: 96.0, 97.2; కేరళ: 100.7; 97.2;

## శ్రమ ఎవరిది శిలాఫలకాలు ఎవరివి

మొదటిపేజీ తరువాయి

" బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడే జిల్లా జైలుకు భూసేకరణ చేశాం. జైలు నిర్మాణం పూర్తయి రెండేళ్లయింది. ఇప్పుడు వచ్చి మీరు ప్రారంభిస్తున్నారు. శ్రమ ఎవరిది.. శిలాఫలకం ఎవరిది? ఇప్పటికీ రుణమాఫీ పూర్తి కాలేదు. నర్మెట్టలోనే 350 మంది రైతులకు రుణమాఫీ అవ్వలేదు. మూడు పంటలకు రైతుబంధు ఎగ్గొట్టారు. రైతుబంధు బకాయిలు వెంటనే ఇవ్వాలని రైతుల తరఫున అడుగుతున్నా. పంటల బీమా ఇప్పటికీ చేయించలేదు. వర్షాలు, తుపానుల వల్ల నష్టపోయిన పంటలకు బీమా రాలేదు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక సిద్దిపేటకు ఒక్క కొత్త ప్రాజెక్టు కూడా ఇవ్వలేదు" అని హరీశ్‌రావు ఆరోపించారు.

## ఫుడ్ సేఫ్టీలో అత్యాధునిక పరిశోధన శాల

మొదటిపేజీ తరువాయి

తిరుమలలో ప్రతిష్టాత్మకంగా ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ల్యాబ్‌ని సీఎం చంద్రబాబు ప్రారంభించారని వ్యాఖ్యానించారు. గతంలో జరిగిన దురదృష్టకరమైన సంఘటనలను దృష్టిలో ఉంచుకొని 2024లో ఎఫ్ఎస్ఎస్ఏఐతో ఏపీ ప్రభుత్వం ఎంవోయూ కుదుర్చుకుందని తెలిపారు. విశాఖపట్నం, గుంటూరు, తిరుపతిలో స్టేట్ ఫుడ్ ల్యాబ్‌కి అదనంగా కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని ప్రస్తావించారు.

శనివారం తిరుమలలో పర్యటించి, పలు కార్యక్రమాల్లో మంత్రి సత్యకుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. రూ.25 కోట్లతో నిర్మించిన ఈ పరిశోధన శాలలో అత్యాధునిక పరికరాలు ఉన్నాయని వెల్లడించారు. ఎన్ఏబీఎల్ అక్రిడిటేషన్ వచ్చిన తర్వాత పూర్తి స్థాయిలో ఈ పరిశోధన శాల పని చేస్తోందని వివరించారు. అప్పటి వరకు అనాలిసిస్ జరుగుతునే ఉంటుందని తెలిపారు. మూడు నెలల్లో గుంటూరు, వైజాగ్‌లో పరిశోధన శాలలను ప్రారంభించేలా ఏర్పాట్లు చేస్తున్నామని వెల్లడించారు. ఏపీలో వివిధ ప్రాంతాల్లో 11 స్టేట్ ఫుడ్ ల్యాబ్‌లను ఆధునీకీకరించామని అన్నారు. నాణ్యతలో ఎక్కడ రాజీపడ బోమని మంత్రి సత్యకుమార్ పేర్కొన్నారు.

## ఆరు గ్యారంటీల్లో అరగ్యారంటీ అయినా అమలైందా?: కేటీఆర్

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: కాంగ్రెస్ ప్రభుత్వం 4 కోట్ల మందికి టోపీ పెట్టిందని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. సీఎంగా రేవంత్‌రెడ్డి ప్రమాణస్వీకారం రోజున 6 గ్యారంటీల దస్త్రంపై సంతకం చేశారని గుర్తు చేశారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. అభయహస్తం దస్త్రంపై సీఎం తొలి సంతకం చేశారన్నారు. గవర్నర్ ప్రసంగంలోనూ ఆరు గ్యారంటీలపై సంతకం జరిగిందని చెప్పించారన్నారు.

" ఆరు గ్యారంటీల్లో అర గ్యారంటీ కూడా ఇప్పటివరకు అమలు కాలేదు. సీఎం సంతకం చేసిన దస్త్రం కనిపించకుండా పోయింది. ఆరు గ్యారంటీలకు చట్టబద్ధత కోరుతూ ప్రైవేటు మెంబర్ బిల్లు ప్రవేశపెట్టనున్నాం. వచ్చే శుక్రవారం నాడు శాసనసభలో మేం ప్రైవేటు బిల్లు పెట్టాలని నిర్ణయించాం. అందుకు అనుమతి ఇవ్వాలని స్పీకర్‌ను కోరుతున్నాం. కాంగ్రెస్ హామీ ఇచ్చిన అంశమే కాబట్టి ఆ పార్టీ కూడా బిల్లుకు మద్దతు ఇవ్వాలి. మహిళలకు నెలకు రూ.2,500 ఇస్తామన్నారు.. వెంటనే అమలు చేయాలి. పింఛను రూ.2వేల నుంచి రూ.4 వేలకు పెంచుతామన్నారు.. వెంటనే పెంచాలి. విద్యార్థులకు విద్యాభరోసా కార్డులు ఇస్తామన్నారు.. వెంటనే ఇవ్వాలి. కౌలు రైతులకు రూ.15 వేలు ఇస్తామన్నారు.. అదీ అమలు చేయాలి. మేం పెట్టే బిల్లు పాస్ అయితే, హామీలన్నీ చట్టప్రకారంగా అమలవుతాయి" అని కేటీఆర్ పేర్కొన్నారు.

## పశు పోషకులకు ఊరట

మొదటిపేజీ తరువాయి

పశుసంవర్ధక రంగానికి ఏపీ సర్కార్ భారీ ఊరట కల్పించింది. పట్టణాల్లో పశుపోషకులకు అభివృద్ధి ఛార్జీల నుంచి మినహాయింపునిచ్చింది. భవన అనుమతుల రుసుములో సడలింపులు చేసింది. ఈ సందర్భంగా అమరావతిలోని సచివాలయంలో వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు శనివారం మాట్లాడారు. రాష్ట్రంలో పశుసంవర్ధక రంగాన్ని బలోపేతం చేస్తూ పశుపోషకులు, చిన్నరైతులకు పెద్దఎత్తున ఊరటనిచ్చేలా నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. ఏపీలోని పట్టణ స్థానిక సంస్థలు, పట్టణ అభివృద్ధి సంస్థల పరిధిలో డెయిరీ ఫారాలు, గొర్రెలు/మేకల పెంపకం కేంద్రాలు, పందుల పెంపకం యూనిట్లు, ఇతర పశుసంవర్ధక ఫారాలకు బెటర్‌మెంట్, డెవెలప్‌మెంట్ ఛార్జీలు మినహాయింపునిచ్చినట్లు మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. ఈ ఫారాలకు భవన అనుమతి/లైసెన్స్ రుసుమును గ్రామ పంచాయతీల్లో వసూలు చేసే రుసుముకు సమానంగా నిర్ణయించినట్లు తెలిపారు. నిర్ణయం ద్వారా పట్టణ ప్రాంతాల్లో పశుపోషణపై ఆధారపడిన రైతులు, చిన్న వ్యవసాయదారులకు ఆర్థిక భారం గణనీయంగా తగ్గే అవకాశం ఉందని మంత్రి చెప్పుకొచ్చారు. ఈ నిర్ణయంతో మరింత మందికి స్వయం ఉపాధి, సమృద్ధి లభిస్తుందని వెల్లడించారు. గత జూన్‌లో జరిగిన సీఎం కాంక్లేవ్ మీటింగ్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన హామీని అమలు చేస్తూ ఈ నిర్ణయం తీసుకున్నామని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.

## ఆధ్యాత్మిక కేంద్రాలుగా టిటిడి ఆలయాలు

మొదటిపేజీ తరువాయి

తిరుమల తిరుపతి దేవస్థానం పరిధిలోని ఆలయాలను అత్యంత అధునాతన ఆధ్యాత్మిక కేంద్రాలుగా అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు టిటిడి బోర్డు సభ్యులకు సూచించారు. తిరుమల పవిత్రతకు భంగం కలిగించే చర్యలను అరికట్టేందుకు అత్యాధునిక సీసీ కెమెరాలు, ఫేస్ రికగ్నిషన్ వ్యవస్థలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. తిరుమలలో ఇప్పటికే ఈ వ్యవస్థను ప్రయోగాత్మకంగా అమలు చేస్తున్నట్లు అధికారులు సీఎంకు వివరించారు. తిరుమలలో భవిష్యత్తులోనూ కాలుష్యానికి అవకాశం లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. తిరుమలలో పర్యటించిన సీఎం.. శనివారం వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లోని ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో బోర్డు సభ్యులు, అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. తిరుమలలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకూడదన్నారు. ముందస్తుగానే సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించే విధంగా వ్యవస్థను మరింత బలోపేతం చేయాలన్నారు. భక్తులు క్యూలైన్లలోకి ప్రవేశించిన సమయం నుంచి శ్రీవారి దర్శనం పూర్తి చేసుకొని తిరుగుప్రయాణం అయ్యే వరకు వారికి అందుతున్న సౌకర్యాలను కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా పర్యవేక్షించాలని ఆదేశించారు. మరిన్ని ఆలయాల నిర్మాణం ద్వారా భక్తి భావాన్ని పెంపొందించేందుకు కార్యాచరణ సిద్ధం చేయాలని సీఎం పేర్కొన్నారు. అన్నదానం, ప్రాణదాన టస్టు సేవలు విజయవంతంగా కొనసాగుతున్నాయని, ప్రాణదానం ట్రస్టు సేవలను విస్తరించి మెరుగైన వైద్య సేవలు అందించాలని సీఎం సూచించారు. శ్రీవారి సేవలో పాల్గొనే సేవకులకు వారి నైపుణ్యానికి తగ్గట్టుగా శిక్షణ ఇచ్చి, వారి సేవలను తితిదే పరిధిలోని అన్ని ఆలయాల్లో వినియోగించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. తితిదేలో అమలు చేస్తున్న విధానాలు దేశంలోని ఇతర ఆలయాలకు మార్గదర్శకాలుగా నిలిచేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ ద్వారా క్యూలైన్ మేనేజ్‌మెంట్ విధానాన్ని అమలు చేయాలన్నారు.

## యుద్ధం విరమించే ఆలోచనలో ఉన్నాం

మొదటిపేజీ తరువాయి

అమెరికా రక్షణ కల్పించదని స్పష్టం చేశారు. ఒకవేళ తమ సాయం కోరితే.. సహాయం అందించేందుకు తాము సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఇరాన్ ముప్పు తొలగిపోయిన తర్వాత ఆ అవసరం ఉండదన్నారు. ఇకపోతే యుద్ధం నేపథ్యంలో ఇంధన సరఫరాపై ప్రపంచవ్యాప్తంగా ఆందోళనలు వెల్లువెత్తుతున్నాయి. ఈ క్రమంలో ట్రంప్ యంత్రాంగం కీలక నిర్ణయం తీసుకుంది. సముద్రంలో నిలిచిపోయిన ఇరాన్ చమురుపై ఆంక్షలను ఎత్తివేస్తున్నట్లు ప్రకటించింది. ఆ దేశ చమురు అమ్మకాలకు 30 రోజుల మినహాయింపు జారీ చేసింది. అమెరికా ట్రెజరీ కార్యదర్శి స్కాట్ బెసెంట్ ఈ విషయాన్ని ప్రకటించారు. అంతర్జాతీయ మార్కెట్‌లో చమురు సరఫరాను పెంచేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఈ తాత్కాలిక చర్యతో 14 కోట్ల బ్యారెళ్ల ఇరాన్ చమురు ప్రపంచ మార్కెట్లలోకి వస్తుందన్నారు. ఇప్పటికే సముద్రంలో నిలిచిపోయిన ఇరాన్ చమురు విక్రయించ డానికి మాత్రమే ఈ అనుమతులు వర్తిస్తాయని స్పష్టంచేశారు. అమెరికా మినహాయింపులపై ఇరాన్ స్పందించింది. ప్రస్తుతం అంతర్జాతీయ మార్కెట్లకు సరఫరా చేసేందుకు తమ వద్ద అదనపు ముడి చమురు లేదని టెహ్రాన్ తెలిపింది. ఈ మేరకు ఇరాన్ ఇంధన మంత్రిత్వశాఖ ప్రతినిధి ఎక్స్‌లో పోస్టు పెట్టారు. చమురు సరఫరాపై ఆందోళనలు తగ్గించేందుకే యూఎస్ ఇలాంటి ప్రకటన చేసిందన్నారు.

## ప్రతి 45 రోజులకు ఒక ఎయిర్‌పోర్ట్ :

మొదటిపేజీ తరువాయి

విశాఖ వన్‌టౌన్ : ప్రపంచంలోనే సురక్షితమైన దేశంగా భారత్ నిలిచిందని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు అన్నారు. భారత్ సుస్థిరమైన వృద్ధిని ప్రపంచ దేశాలు ఆసక్తిగా గమనిస్తున్నాయని పేర్కొన్నారు. విశాఖలో జరిగిన ఓ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. "ప్రతి 45 రోజులకు ఒక విమానాశ్రయాన్ని ప్రారంభిస్తున్నాం. ఉడాన్ స్కీమ్ ద్వారా సామాన్యుడికి విమాన ప్రయాణం అందుబాటులోకి వచ్చింది. ఎన్డీయే హయాంలో ఎయిర్‌పోర్టుల సంఖ్య 167 కు చేరింది. స్వదేశీ తయారీ విమానాలు అందుబాటులోకి వస్తే డొమెస్టిక్ సర్వీసులు మరింత విస్తృతమవుతాయి" అని పేర్కొన్నారు.

## ఆయిల్ పామ్ ఫ్యాక్టరీకి నేడు సిఎం రేవంత్ ప్రారంభం

మొదటిపేజీ తరువాయి

అదే రోజు రాష్ట్ర రైతులకు రైతు భరోసా నిధుల విడుదల కూడా జరగనుంది. ఈ రెండు కార్యక్రమాలు ఒకే వేదికపై జరగడం తెలంగాణ రైతాంగానికి శుభసూచకంగా భావించాలి. ఈ సందర్భంగా నర్మెటలో భారీ ఏర్పాట్లు చేశారు. సిఎం రేవంత్ రెడ్డి, వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల, పొన్నం తదితరులు పాల్గొంటారు. పోలీసులు భారీగా బందోబస్తు ఏర్పాటు చేశారు. రైతులకు దీర్ఘకాలిక ఆదాయం కల్పించే పంటగా ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికతో ముందుకెళ్తోంది. ఈ నేపథ్యంలో నర్మెట్టలో అత్యాధునిక ఆయిల్ పామ్ ప్రాసెసింగ్ యూనిట్ నిర్మించారు. సుమారు 62 ఎకరాల విస్తీర్ణంలో రూ.300 కోట్ల వ్యయంతో నిర్మించిన ఈ ఫ్యాక్టరీ ఆధునిక సాంకేతికతతో రూపొందించారు. ప్రారంభంలో గంటకు 30 మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో పనిచేసే ఈ మిల్లు భవిష్యత్తులో 120 మెట్రిక్ టన్నుల వరకు విస్తరించేలా రూపకల్పన చేశారు. ఈ ప్రాజెక్టు వేగంగా పూర్తికావడంలో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కీలక పాత్ర పోషించారు. ఆయన తరచుగా క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ పనుల పురోగతిని సమీక్షించారు. అదే విధంగా జంగా రాఘవరెడ్డి నాయకత్వంలో ఆయిల్ ఫెడ్ అధికారులు ఫ్యాక్టరీ నిర్మాణాన్ని రికార్డు సమయంలో పూర్తి చేశారు. ఫ్యాక్టరీ ప్రారంభోత్సవం సందర్భంగా మార్చి 20 నుంచి 22 వరకు మూడు రోజులపాటు రైతు మేళా నిర్వహిస్తున్నారు. ఇందులో ఆధునిక వ్యవసాయ పద్ధతులు, ప్రభుత్వ పథకాలు, ఆయిల్ పామ్ సాగులోని మెలకువలపై రైతులకు ప్రత్యక్ష అవగాహన కల్పిస్తున్నారు. రైతులకు తక్షణ ఆర్థిక సహాయం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా నిధులను విడుదల చేయాలని నిర్ణయించింది. మొదటి విడతగా నర్మెట్టలో జరిగే కార్యక్రమంలో 70 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.3,590 కోట్లు నేరుగా జమ చేయనున్నారు. అనంతరం మరో 20 రోజుల తర్వాత రూ.2,650 కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేయనున్నారు. ఏప్రిల్ నెలాఖరులోగా మిగిలిన రైతులకు కూడా నిధులు అందజేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. మొత్తంగా రాష్ట్రంలో 1.50 కోట్ల ఎకరాలకు సంబంధించి సుమారు రూ.9,000 కోట్లు రైతు భరోసా నిధులు రైతుల ఖాతాల్లో జమ కానున్నాయి. రైతులు వ్యవసాయరంగంలో ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించి .. ఆదాయం బాటలో నడవాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం రైతు మహోత్సవ మేళా కార్యక్రమాన్ని సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం నర్మెటలో నిర్వహిస్తోంది. ఈ మేళాలో వ్యవసాయం, ఉద్యానం, పట్టుపరిశ్రమ, మత్స్యశాఖ, మార్క్‌ఫెడ్, విత్తనాభివృద్ధి సంస్థ, చేనేత జౌళి శాఖలతోపాటు విజయడైరీ, సాగు యంత్రాలతో 150 స్టాళను ఏర్పాటు చేశారు. సిద్దిపేట, రాజన్న సిరిసిల్ల, జనగామ, కరీంనగర్, హనుమకొండ, యాదాద్రి భువనగిరి, సంగారెడ్డి, మెదక్, వరంగల్, కామారెడ్డి జిల్లాల నుంచి 50 వేల మందికి పైగా పాల్గొంటున్నట్టు జిల్లా వ్యవసాయ అధికారిణి స్వరూపరాణి తెలిపారు.

సోలార్ సాంకేతిక పరిజ్ఞానంతో ఫోన్ యాప్ ద్వారా పొలానికి నీరు అందించే పరిజ్ఞానం అందుబాటులోకి వచ్చింది. 'ఆటోపామ్' సంస్థ వారు ఫోన్‌ను వాడుతూ పంటకు నీరు అందించే సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుబాటులోకి తెచ్చారు. బిందు సేద్యంలో పంటకు మందులను సైతం పంపవచ్చు. ఒకసారి ఏర్పాటు చేసుకుంటే పదేళ్ల పాటు వినియోగించుకోవచ్చని సంస్థ నిర్వాహకులు తెలిపారు. ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం విద్యార్థులు ఆవిష్కరించిన సమీకృత వ్యవసాయ ప్రదర్శన ఇది. చిన్న, సన్నకారు రైతులకు ఎంతో లాభదాయకం. 2-3 ఎకరాలు భూమి ఉన్న రైతులు ఒకే పంట కాకుండా వరి, కందులు, మొక్కజొన్న, కూరగాయలు, ఆకుకూరలు, పశుగ్రాసం, కోళ్ల పెంపకం, పాడి పరిశ్రమ, చేపలు, గొర్రెలు, మేకల పెంపకం చేపట్టవచ్చు. రోజూ ఆదాయం పొందవచ్చని విద్యార్థిని శివాని తెలిపారు. సంప్రదాయ పంటలను సాగు చేసి నష్టాలు చవిచూసిన రైతులకు అధిక దిడుబడులు సాధించే దిశగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆవిష్కరించిన నూతన వంగడాలు ఇవి. వరి రకాలు తెలంగాణ సోనా, కె.యన్.ఎమ్ 1638, కంది డబ్ల్యూఆర్జీ 255, పెసర ఎం.జి.జి. 385, వేరుశనగ జేసీజీ 2141, ఆముదం పీసీఎస్ 262, తెలంగాణ జొన్న, పాలెం రాగి వంటి సంకర జాతి విత్తనాలను ప్రదర్శించారు.

# భూమి పూజ చేసిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ చెరుకు శ్రీనివాస్ రెడ్డి.

మేకార్తి దినపత్రిక మార్చి 22 సిద్దిపేట జిల్లా ఇంచార్జ్ పాపని స్వామి ప్రతినిధి.

సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం రఘుత్తంపల్లి, పోతారం, వెంకటగిరి తాండ గ్రామలలో పలు అభివృద్ధి పనులకు భూమి పూజ కార్యక్రమం చేసిన దుబ్బాక నియోజవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి .దుబ్బాక మండలం రఘుత్తంపల్లి, పోతారం, వెంకటగిరి తండా, గ్రామలలో అభివృద్ధి కొరకు మంజూరైన పలు పనులను ఈరోజు భూమి పూజ చేసి ప్రారంభించిన దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి.రఘుత్తంపల్లి, గ్రామంలో ఎన్ అర్ జి ఈ యస్



నిధుల ద్వారా 10 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్లు మరియు మురికి కాలువల నిర్మాణ పనులకు భూమి పూజ నిర్వహించారు..పోతారం గ్రామంలో 10 లక్షల రూపాయల నిధులతో సిసి రోడ్లు డ్రైనేజీ పనులను భూమి పూజ చేశారు. వెంకటగిరి తాండ గ్రామంలో 10 లక్షల రూపాయల నిధులతో సిసి రోడ్లు, డ్రైనేజీ పనులకు భూమి పూజ చేశారు..ఈ సందర్భంగా ప్రజలతో మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి పట్ల కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉన్నదని, ప్రజల అవసరాలకు అనుగుణంగా మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని శ్రీనివాస్ రెడ్డి గారు తెలిపారు..ఇట్టి కార్యక్రమంలో దుబ్బాక ఏ యం సి చైర్మన్ కొంగరి రవి, రఘుత్తంపల్లి గ్రామ సర్పంచ్ కడుదురి పల్లవి నరేందర్ రెడ్డి, పోతారం గ్రామ సర్పంచ్ సల్కం రేణుక మల్లేష్ యాదవ్, వెంకటగిరి తండా గ్రామ సర్పంచ్ బానోతు రంజా, చేగుంట ఏ యం సి చైర్మన్ తాడెం వెంగళరావు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అనంతుల శ్రీనివాస్, కిసరి శ్రీనివాస్, కిసాన్ సేల్ జిల్లా నాయకులు మల్లు గారి రామచంద్ర రెడ్డి, శ్రీహరి, సోలిపేట ప్రసాద్ రెడ్డి, కోమటిరెడ్డి పద్మా రెడ్డి తదితరులు పాల్గొన్నారు..

# జల మహోత్సవం కార్యక్రమం.

మేకార్తి దినపత్రిక మార్చి 22 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

కొమురవెల్లి మండలం రసులాబాద్ గ్రామంలో గ్రామ సర్పంచ్ పచ్చిమడ్ల అనుష స్వామి గౌడ్ ఆధ్వర్యంలో జల మహోత్సవం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా =ఔ ఆర్ డబ్ల్యు ఎస్ ఎస్సీ పుట్ట వెంకటరెడ్డి , డి ఈ నర్సింలు మరియు డి ఈ యాదగిరి ఏ ఈ దివ్య ఎంపీఓ శ్రీనివాస్ వర్మ రావడం జరిగింది. మిషన్ భగీరథ వాటర్ తగడం వల్ల ఆరోగ్యంగా ఉంటారని చెప్పారు. ఆరో వాటర్ మరియు మిషన్ భగీరథ వాటర్ మరియు మన గ్రామాలలో ఉన్న బోర్ వాటర్ వీటిపై టెస్టులు చేసి ఎ వాటర్ మంచివి అనేది ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. మిషన్ భగీరథ వాటర్ లో మిల్లర్స్ మంచిగా ఉంటావని ఆర్ ఓ వాటర్ లో కెమికల్స్ ఉంటాయని తెలియజేసారు. ఆర్వో వాటర్ తాగితే అనారోగ్య సమస్యలు వస్తాయని తెలియజేశారు. అలాగే గ్రామంలోని ప్రజలందరూ మిషన్ భగీరథ వాటర్ తాగాలని వాటర్ ను వేస్ట్ చేయవద్దని చెప్పడం జరిగింది .సర్పంచ్ మాట్లాడుతూ మిషన్ భగీర వాటర్ వాడుకునే విధంగా కృషి చేస్తామని చెప్పడం జరిగింది .అలాగే గ్రామ ప్రజలందరూ వాటర్ ను వేస్ట్ చేయ వద్దు అని చేప్పడం జరిగింది. ముఖ్యంగా సిద్దిపేట జిల్లాలో మా గ్రామంలో జల మహోత్సవ కార్యక్రమం



చేసినందుకు మా గ్రామ ప్రజలకు మిషన్ భగీరథ వాటర్ మీద అవగాహన కల్పించినందుకు జిల్లా అధికారులందరికీ గ్రామ ప్రజల తరపున పాలకవర్గం తరపున ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సుదర్శన్ మాజీ సర్పంచ్ స్వామి గౌడ్ వార్డు సభ్యులు మల్లేశం బౌద్ధూర్ మంజుల లక్ష్మి పరశురాములు శ్రీకాంత్ మరియు గ్రామపంచాయతీ కార్యదర్శి బాలనర్స్ వివిధ శాఖల అధికారులు గ్రామ పెద్దలు యువకులు, మహిళలు గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వైశ్య భవన్లో నిర్వహించిన జల దినోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న మేయర్

మేకార్తి దినపత్రిక కరీంనగర్ టౌన్ రిపోర్టర్, మంద జయ ప్రకాష్ రెడ్డి.

మార్చి 22 ప్రపంచ జల దినోత్సవంవేసవి కాలంలో భూగర్భ జలాలు అడుగంటి పోతాయని జల సంరక్షణతోనేనీటినివారించుకోవచ్చునని నగర పాలక సంస్థ మేయర్ కొలగాని శ్రీనివాస్ అన్నారు. ఆదివారం ఉదయం స్థానిక వైశ్య భవన్ లో మానేరు పర్యావరణ సమితి నిర్వహించిన ప్రపంచజలదినోత్సవకార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని సుజలాం సుఫలాం అనే గోడ ప్రతులని ఆవిష్కరించి ఆయన మాట్లాడుతతూ ఎండాకాలం త్రాగునీరు లేక ఎంతోమందిప్రజలు ఇక్కట్ల పాలవుతున్నారని వర్షాకాలంలో వాన నీరు వృధాగా పోతున్నదని



ఒడిసిపట్టుకోవాలనే ఆలోచన లేదని కావున ప్రతి ఒక్కరు తమ ఇంటిలో మరియు వ్యవసాయ భూమిలో ఇంకుడు గుంతలు ఏర్పాటుచేసుకోవాలని అన్నారు.మానేరు పర్యావరణ సమితి అధ్యక్షులు తోట లక్ష్మణ రావు మాట్లాడుతూ పొలాలలో ఎండిపోయిన బోరు భావి చుట్టు ఇంకుడు గుంత ఏర్పాటు చేసుకోవచ్చునని గుట్టల చుట్టు, బీడు భూముల చుట్టు కాంటూరు కంధకాలు త్రవ్వుకోవాలని ప్రతి గ్రామం లో వాగుల కు అడ్డంగా వాటర్ షెడ్ ప్రాజెక్ట్ నిర్మాణం చేసుకోవటం వలన భూగర్భ జలాలు పెరిగి నీటి కొరత తీరు తుందని అన్నారు. సర్వో దయ అధ్యక్షులు పెద్ది లక్ష్మీనారాయణ మాట్లాడు తూ కలుషిత నీరు త్రాగడం వలన లక్షలాది మంది జలురోగాలభారినపడుతున్నారని చాలా మంది చిన్న పిల్లలు చనిపోతున్నారని కావున జలవనరులు కలుషితం కాకుండా కాపాడుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమం లో గంజి స్వరాజ్యబాబు, వంగల పవన్, కన్న కృష్ణ, చిదుర సురేష్, నలుమాచు సుదర్శన్, యాదవ రాజు, పబ్బ అరుణ తదితరులు ప్రసంగించారు, ప్రధాన కార్యదర్శి సామ నారాయణ వందన సమర్పణ చేశారు.ఇట్టి కార్యక్రమం లో కొమురవెల్లి వెంకటేశం, కట్కూరి సుధాకర్, పెద్ది విద్యాసాగర్, నలుమాచు చంద్రశేఖర్, తోడుపునూరి దశరథం,కైలాస నవీన్,తదితరులు పాల్గొన్నారు.

# నియంత ధోరణితో ప్రపంచశాంతికి భంగం కలిగిస్తున్న మూర్ఖుల మృత్యు క్రీడపై కన్నీరై రాలిన అక్షరం.

– మృత్యు క్రీడత్రివిక్రమ శర్మ
సిద్దిపేట్.

మేకార్తి దినపత్రిక మార్చి22 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

మధ్య ప్రాచ్యంపై మంటల సెగ చమురు క్షేత్రం పై ప్రతీకారపు భగభగబాంబుల వర్షం తో దద్ధరిల్లుతున్న భూమాత ఆకాశం నుండి రాలుతున్న అగ్నికీలలు. భవనాలు నేలమట్టం ప్రాణాలు భూస్థాపితం నియంతల అహంకారపు జ్వాలకు ప్రపంచం అగ్నిగుండం మొగ్గలోనే చిదిమి వేస్తున్న పసి బాల్యం అకాల మరణాల ఆత్మ ఘోషలు. ఆకలి చావుల ఆర్త నాదాలు వేల ఏండ్ల చరిత్రకు వెర్రివాడి మరణ శాసనం నాగరిక సమాజానికి నయవంచకుడి యుద్ధోన్మాదం .కొని తెచ్చి పెట్టిన యుద్ధం కోట్ల మంది ప్రజలపై క్రోధం మందులు కరువయ్యాయి మందు గుండ్ల వర్షం తప్ప అన్నం కరువయ్యింది ఆకలి కేకలు తప్ప భద్రత కరువయ్యింది బంకర్లలో ఊపిరి పోరాటం తప్ప.కను రెప్ప పాటులో కనీవినీ ఎరుగని కల్లోలం కళ్ళు మూసినా కనపడుతున్న నరమేధం చెవులు మూసినా వినపడుతున్న మృత్యుమృదంగం కలియుగ యమ దూతల కర్కశ పాశపు పన్నాగం ప్రార్థనలు ఫలించక రోదనలు చలించక వేదనలు కదిలించక భవిష్యత్తును బలి తీసుకుంటున్న భకాసురలనుండి మానవత్వం మంట గలిసిన మూర్ఖుల మృత్యు క్రీడ నుండి ప్రపంచాన్ని రక్షించే పరమాత్ముడెక్కడ.



# అంగన్వాడీలకు కొత్త ఫోన్లు!

మేకార్తి దినపత్రిక మార్చి 22 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

తెలంగాణ రాష్ట్రంలోని అంగన్?వాడీ టీచర్లకు కొత్త మొబైల్ ఫోన్లు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. పోషణ్ ట్రాకర్ ద్వారా అంగన్వాడీ వివరాలను అప్డేట్ చేసేందుకు ఇదివరకే ప్రభుత్వం ఇచ్చిన ఫోన్లు పాతబడిపోవడంతో.. కొత్త ఫోన్లు ఇచ్చేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.పది రోజుల్లోనే సీఎం రేవంత్ ఆ ఫోన్లను అందజేయనున్నట్లు సమాచారం. కొత్తగా 4+ ర్యామ్, 64+దీ మెమొరీ సామర్థ్యం ఉన్న ఫోన్లను ఇవ్వనున్నారు.అంగన్వాడీ టీచర్ ప్రతిరోజు ఫోన్లో పోషణ్ ట్రాకర్ యాప్లో 14 రకాల వివరాలు అప్డేట్ చేయాల్సి ఉంటుంది.

# తిరుమలేష్ కుటుంబ సభ్యులను ఆశీర్వదించిన బీచుపల్లి పుష్కర్ ఘాట్ పురోహితులు అనిల్ శర్మ



మేకార్తి దినపత్రిక మార్చి 22 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

మల్దకల్ మండలం బిజ్వారం గ్రామంలో శనివారం రాత్రి బీచుపల్లి పుష్కర్ ఘాట్ పురోహితులు అనిల్ శర్మ,వారి టీమ్ సభ్యులతో కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం జర్నలిస్ట్ తిరుమలేష్ నివాసానికి చేరుకొని వారి కుటుంబ సభ్యులను ఆశీర్వదించి గుడ్ ఫ్రైడే పండుగ నిమిత్తమై నూతన వస్త్రాలను అందజేసి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా బీచుపల్లి పుష్కర్ ఘాట్ పురోహితులు అనిల్ శర్మ ను, జర్నలిస్ట్ తిరుమలేష్ కుటుంబ సభ్యులు కలిసి శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అనిల్ శర్మ మాట్లాడుతూ.... చాలా రోజుల తర్వాత తిరుమలేష్ నివాసానికి రావడం ఆనందంగా ఉందని అన్నారు.వారు ఇచ్చిన ఆతిత్యం మరువలేనిదని అన్నారు. కార్యక్రమంలో కేటి దొడ్డి మండలం అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ జల దినోత్సవం సందర్భంగా

- ఓల్లేపు దేవయ్య జ్ఞాపకార్థం చలివేంద్రం ప్రారంభం
- వడ్డెర ఒల్లపు చంద్రం ఆధ్వర్యంలో




మేకార్తి దినపత్రిక, మార్చ్ 22 ముస్తాబాద్

రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలో ప్రపంచ జల దినోత్సవం సందర్భంగా ఓ ల్లపు చందు అన్న ఓల్లపు దేవయ్య జ్ఞాపకార్థంగా చలివేంద్రాన్ని ఘనంగా ప్రారంభించారు. చలివేంద్రం ప్రారంభించిన సెస్ డైరెక్టర్ బిఆర్ఎస్ బొంపల్లి సురేందర్ రావు , మండల అధ్యక్షులు ఏళ్ల బాల్రెడ్డి పట్టణ ఏదండి నరసింహారెడ్డి చెవుల మల్లేశం డాక్టర్ ఎర్రవెల్లి చంద్రశేఖర్ కరీంనగర్ జిల్లా కో ఆప్షన్ సభ్యులు సర్వర్ పాష మాజీ సర్పంచ్ గాండ్ల సుమతి సంతోష్ రావు. పాల్గొని వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రజలకు తాగునీరు అందించాలని ఉద్దేశంతో జై చంద్రబాబు ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు, గ్రామ ప్రజలు వడ్డెర కులస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ గూటికి చేరిన సర్పంచ్ మల్లు గారి పద్మ నర్సగౌడ్



మేకార్తి దినపత్రిక, మార్చ్ 22 ఎల్లారెడ్డిపేట

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ మల్లు గారి పద్మ మాజీ జెడ్పిటిసి మల్లు గారి నర్సాగౌడ్ కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు మల్లు గారి పద్మ నర్సాగౌడ్ నీ రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ అజ్మతుల్లా హుస్సేన్ జిల్లా అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ మాజీ శాసనసభ్యులు కటకం మృత్యుంజయం కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేసి జిల్లాలోనే అత్యధిక మెజార్టీతో గెలిచిన మల్లు గారి పద్మ కాంగ్రెస్ పార్టీలో చేరడంతో పార్టీ కి బలం చేకూరింది అనంతరం సర్పంచ్ పద్మ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కోసమే అధికార పార్టీలోకి వెళ్లడం జరిగిందని రానున్న రోజులలో కాంగ్రెస్ పార్టీలో చెరుకైన పాత్ర పోషిస్తానని గ్రామ అభివృద్ధి కోసం తనకు పార్టీ సహాయ సహకారాలు అందించాలని కోరారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు హమీద్ నాయకులు అక్కపెల్లి బాలయ్య బంగ్లా రాజుగౌడ్ లక్కం నాంపల్లి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వాల ఉచిత వాగ్దానాలు ప్రజల దగాకే!

**- ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య**
**- అశ్వారావుపేటలో అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రథమ మహాసభలు**



మేకార్తి దినపత్రిక
ఓట్ల కోసం ఉచిత వాగ్దానాలతో ప్రజలను వంచిస్తూ, అధికారంలోకి వచ్చాక రైతాంగం, కూలీల నడ్డి విరుస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడాలని ఇల్లందు మాజీ ఎమ్మెల్యే, ప్రజా నేత గుమ్మడి నరసయ్య పిలుపునిచ్చారు. శనివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట పట్టణంలోని శ్రీ సత్య సాయి కళ్యాణ మండపంలో అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం (ఏఐపీకేఎంఎస్) జిల్లా మొదటి మహాసభలు అత్యంత వైభవంగా జరిగాయి. ముందుగా సంఘం జిల్లా అధ్యక్షులు నాయని రాజు సంఘం జెండాను ఆవిష్కరించారు. ఈ సభకు దాసరి సాయి, అమర్లపూడి రాము, ముద్దా బిక్షం అధ్యక్ష వర్గంగా వ్యవహరించగా, జిల్లా కార్యదర్శి గోకినపల్లి ప్రభాకర్ సంతాప తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. ప్రభుత్వాలపై నిప్పులు చెరిగిన గుమ్మడి నరసయ్య ఈ మహాసభలకు ముఖ్యఅతిథిగా హాజరైన ఐదుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన గుమ్మడి నరసయ్య తన శైలిలో ప్రభుత్వాల తీరును ఎండగట్టారు. మార్కెట్‌లో నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్నంటుతున్నాయని, రోజుకు వెయ్యి రూపాయలు కూలి ఇచ్చినా కనీస అవసరాలు తీరని పరిస్థితి ఉందని, కానీ కూలీలకు అంత వేతనం ఇచ్చే నాథుడే లేడని, మన కష్టానికి తగిన ఫలితం దక్కడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బడ్జెట్ అంకెల గారడీ బడ్జెట్ ప్రసంగాలు వినడానికి విందు భోజనంలా ఉన్నా, ఆచరణలో పేదవాడి కడుపు కొట్టేలా ఉన్నాయని విమర్శించారు. ఇచ్చిన 6 గ్యారంటీలు, 420 హామీలను విస్మరించి, మళ్లీ కొత్త పేర్లతో పథకాలు తెచ్చి జనాలను మభ్యపెడుతున్నారని మండిపడ్డారు. ఢిల్లీ వేదికగా రైతులు పోరాడి రద్దు చేయించిన నల్ల చట్టాలను, మోడీ ప్రభుత్వం మళ్లీ పేర్లు మార్చి దొడ్డిదారిన అమలు చేస్తోందని ఆరోపించారు. మహాత్మా గాంధీ పేరును తొలగించి వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్ గార్ అజివిక గా పేరు మార్చడం పేదల హక్కులను కాలరాయడమేనని ధ్వజమెత్తారు. మావోయిస్టుల లొంగుబాటుపై వ్యాఖ్యలు ప్రస్తుత రాజకీయ పరిణామాలను విశ్లేషిస్తూ నిన్నటి వరకు తుపాకి గొట్టం ద్వారానే రాజ్యాధికారం సిద్ధిస్తుందని నమ్మిన మావోయిస్టులు నేడు లొంగిపోతున్నారని, వారి భవిష్యత్తు ఏంటో వేచి చూడాలని ఆయన వ్యాఖ్యానించారు. పోరాటమే ఏకైక మార్గం మన దేశం వనరులు ఉన్న గొప్ప దేశమని చెబుతారే తప్ప, ఆ సంపద పేదరికంలో మగ్గుతున్న రైతు కూలీలకు ఎందుకు దక్కడం లేదని ఆయన ప్రశ్నించారు. హక్కుల కోసం, ఆత్మగౌరవం కోసం ప్రగతిశీల ఉద్యమాలకు సిద్ధం కావాలని రైతు కూలీలకు పిలుపునిచ్చారు. అలరించిన అరుణోదయ కళారూపాలు అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం మహాసభల సందర్భంగా అరుణోదయ కళాకారులు వేసిన కళారూపాలు అలరించాయి. ఎర్రజెండా పాటలు, నృత్యాలతో, డప్పు మోతలతో సభా ప్రాంగణం మారుమోగింది. ఈ కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుండి అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కార్యకర్తలు రైతులు తదితరులు హాజరయ్యారు.

# మార్చి 25న దమ్మపేట వారాంతపు సంత వేలం పాట

మేకార్తి దినపత్రిక



దమ్మపేట గ్రామ పంచాయతీ కార్యాలయంలో మార్చి 25వ తేదీ బుధవారం ఉదయం 10 గంటలకు 2026-27 సంవత్సరమునకు గాను గ్రామ పంచాయతీ పరిధిలో వారాంతపు సంత వేలం వేయుటకు రూ.1,15,000/- ఒక లక్ష పదహేను వేల రూపాయలు మద్దతు ధర నిర్ణయిస్తూ భద్రాద్రి కొత్తగూడెం డివిజనల్ పంచాయతీ అధికారి కార్యాలయము వారు ఉత్తర్వులు జారీ చేశారు. వేలం పాటను గ్రామ పంచాయతీ సర్పంచ్ మరియు మండల పంచాయతీ అధికారి వారి సమక్షములో నిర్వహించబడుతుంది అని, వారాంతపు సంత వేలంపాటలో పాల్గొనే వారు రూ. 5000/- ఐదు వేల రూపాయల ధరావత్తు సొమ్ము జమ చేయడానికి, వేలం పాట లో పాల్గొనటానికి ఆసక్తి గలవారు సకాలంలో హాజరు కావాలని పంచాయతీ కార్యదర్శి బండి అనంత కుమార్ తెలియజేశారు.

# రంజాన్ వేడుకల్లో పాల్గొన్న మాజీ మంత్రి జహీరాబాద్ ఇంచార్జ్.

**-ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు.**
**- మాజీ మంత్రి జహీరాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఏ.చంద్రశేఖర్**

మేకార్తి దినపత్రిక



సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలోని పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా ఈద్గా వద్ద రంజాన్ పర్వదిన వేడుకల్లో ముస్లిం మైనారిటీ సోదరులతో కలిసి పాల్గొని వారికి పండగ శుభాకాంక్షలు తెలియజేసి సందర్భంగా మాజీ మంత్రి జహీరాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఏ.చంద్రశేఖర్ మాట్లాడుతూ అతి పవిత్రమైన రంజాన్ పర్వదినం మన అందరిలో సోదర భావాన్ని పెంపొందించి, మనలో కొత్త ఉత్సహాన్ని నింపాలని ఆ అల్లాహ్ అస్సిస్సులు జహీరాబాద్ నియోజకవర్గ ప్రజలందరి పైనా ఉండాలని ప్రార్థిస్తున్నానాని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సెట్విన్ ఛైర్మెన్ గిరిధర్ రెడ్డి, జహీరాబాద్ మునిసిపల్ ఛైర్మెన్ యూనుస్,వార్డ్ కౌన్సిల్లోర్స్ మరియు కాంగ్రెస్ నాయకులు హుగ్గెల్లి రాములన్న గారు, తదితరులు పాల్గొన్నారు.

# మహబూబ్ నగర్ ఈద్గా వద్ద బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించి - శుభాకాంక్షలు తెలిపిన జిల్లా ఎస్పీ డి.జానకి

మేకార్తి దినపత్రిక
పవిత్ర రంజాన్ మాసంలో నెల రోజులపాటు ఉపవాసాలు నిర్వహించిన ముస్లిం సోదర సోదరీమణులు ఈద్ పర్వదినాన్ని భక్తి శ్రద్ధలతో జరుపుకుంటున్న సందర్భంగా, మహబూబ్నగర్ పట్టణంలోని ఈద్గా వద్ద ఏర్పాటు చేసిన భద్రతా, బందోబస్తు ఏర్పాట్లను జిల్లా ఎస్పీ డి.జానకి స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ముస్లిం సోదర సోదరీమణులకు ఎస్పీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో ఉన్న ఈద్గాల వద్ద, జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు సంబంధిత పోలీస్ అధికారులు, సిబ్బంది పటిష్టమైన బందోబస్తు





ఏర్పాట్లు చేపట్టారు. ప్రార్థన కార్యక్రమం అనంతరం చిన్నారులకు మరియు ముస్లిం లందరికీ "ఈద్ ముబారక్" అంటూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, రంజాన్ పర్వదినాన్ని శాంతి, సామరస్య వాతావరణంలో ఆనందంగా జరుపుకోవాలని కోరారు. ప్రజల భద్రత దృష్ట్యా పోలీస్ శాఖ తరపున పటిష్టమైన భద్రతా చర్యలు తీసుకున్నామని తెలిపారు. ప్రార్థనలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయడంతో పాటు ట్రాఫిక్ అంతరాయం లేకుండా ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా జిల్లా వ్యాప్తంగా పోలీస్ అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. పండుగ సందర్భంగా నిరంతర పెట్రోలింగ్ కొనసాగిస్తూ ప్రజలకు భద్రత కల్పిస్తామని తెలిపారు. ఈ బందోబస్తు ఏర్పాట్లలో అదనపు ఎస్పీ ఎన్.బి.రత్నం, ఏఆర్ అదనపు ఎస్పీ సురేష్ కుమార్, డీఎస్పీ వెంకటేశ్వర్లు, వన్ టౌన్ ఇన్స్పెక్టర్ అప్పయ్య, ఉమెన్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజేందర్ రెడ్డి మరియు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. ఈ పవిత్ర రంజాన్ పర్వదినం అందరి జీవితాల్లో ఆనందం, శాంతి, సౌభ్రాతృత్వం నింపాలని జిల్లా ఎస్పీ డి.జానకి ఆకాంక్షించా రూ .

# ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ మండల అధ్యక్షులు హన్మంత్ రావు పాటిల్

మేకార్తి దినపత్రిక



ఝరాసంగం లో :రంజాన్ పండుగ పవిత్రతను చాటుతూ, ముస్లిం సోదరుల ఆహ్వానం మేరకు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈరోజు పండుగ వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు హన్మంత్ రావు పాటిల్ మరియు యువ నాయకులు ఉదయ్ శంకర్ పాటిల్ ముస్లిం నాయకుల నివాసాలను సందర్శించి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. ముస్లిం సీనియర్ నాయకులు అష్రఫ్ అలీ, షౌకత్ అన్సార్, లియాఖత్, ఇజ్రాయిల్ మరియు నిస్సార్ అహ్మద్ గారల కోరిక మేరకు వారి గృహాలకు వెళ్ళిన హన్మంత్ రావు పాటిల్, అక్కడ వారి ఆతిథ్యాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రంజాన్ పండుగ మానవత్వానికి, క్రమశిక్షణకు మరియు సోదరభావానికి ప్రతీక అని కొనియాడారు. నియోజకవర్గంలోని ముస్లిం సోదరులందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, యువజన కాంగ్రెస్ కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

# అంకెల గారడితో ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం.

**- తెలంగాణను తిరోగమనంలోకి నెట్టే బడ్జెట్.**
**- మాజీమంత్రి సింగిరెడ్డి.నిరంజన్ రెడ్డి**

మేకార్తి దినపత్రిక



మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి తన స్వగృహంలో పత్రికా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన బడ్జెట్ ప్రజలను తీవ్ర నిరాశకు గురిచేసిందని,రాష్ట్రాన్ని తిరోగమన దిశలో నెట్టే విధంగా ఈ బడ్జెట్ ఉందని ఎద్దవా చేశారు. ఆరు గ్యారంటీలు 11డిక్లరేషన్లు అన్ని మోసమేనని భారతదేశ చరిత్రలో ప్రజలను ఇంత దగాపురితంగా మోసం చేసే బడ్జెట్ నేను చూడలేదని దుయ్యబట్టారు. ఎన్నికల డిక్లరేషన్లో కాంగ్రెస్ ఇచ్చిన ఒక్క వాగ్దానం నిలుపుకోకుండా మహిళలను, వృద్ధులను, దివ్యాంగులను, విద్యార్థినులను ,రైతులను, కార్మికులను, ఉపాధి కూలీలను, హరిజన, గిరిజన, బడుగు బలహీన, మైనార్టీ వర్గాలను మోసం చేసి చరిత్రలోకి ఎక్కిందని గౌరవ నిరంజన్ రెడ్డి ఆరోపించారు. ఈ సమావేశములో జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్ అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్,జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్,మాజీ ఎం.పి.పి ష్ణానాయక్,గంధం.పరంజ్యోతి,గోపాల్ పేట మండల అధ్యక్షులు బాలరాజు, పెబ్బేరు మండలం అధ్యక్షులు వనం.రాములు,కర్రెస్వామి,నాయకులు ధర్మా నాయక్,దేవర్ల.నరసింహ,నాగన్న యాదవ్,నారాయణ నాయక్, జోహెబ్ హుస్సేన్, మహేశ్వర్ రెడ్డి,చిట్యాల.రాము,వడ్డే. రమేష్ మంద.రాము,శంకర్ తదితరులు ఉన్నారు.

# ఘనంగా జరుపుకున్న రంజాన్ గ్రామ సర్పంచ్ చిరంజి లావణ్య రెడ్డి మరియు గ్రామ ముస్లిం పెద్దలు చిన్నలు

మేకార్తి దినపత్రిక




పవిత్రమైన రంజాన్ పండుగ సందర్భంగా గ్రామ సర్పంచ్ చిరంజి లావణ్యరెడ్డి మరియు మాజీ సర్పంచ్ శ్రవణ్ కుమార్ ను ప్రత్యేకంగా ఆహ్వానించి వారికి సాంప్రదాయ పద్ధతిలో సత్కరించి ఆలింగనం చేసుకున్న మైనార్టీ సోదరులు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ లావణ్యరెడ్డి మాట్లాడుతూ ముందుగా ఈద్ ముబారక్ శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా సర్పంచ్ గా గెలిచిన తర్వాత మొట్టమొదటి రంజాన్ పండగ మీ అందరి మధ్యలో జరుపుకోవడం చాలా సంతోషంగా ఉంది కుల మతాలకు అతీతంగా మమ్మల్ని ఆహ్వానించిన మత పెద్దలకు అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు సంతోషమైనా బాధైనా మీ వెన్నంటే ఉంటూ మీ కష్టసుఖాల్లో పాలుపంచుకుంటా అని అన్నారు. మీ అందరిని ఆ అల్లా చల్లగా చూడాలని ఆ దేవుని ప్రార్థించాం అని అన్నారు. మీ ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్న 10 నిమిషాలైనా ఆ దేవుడి దయ వల్ల మనసు ప్రశాంతత ఏర్పడింది అని అన్నారు. ఇలాంటి టైం దొరికినప్పుడు కులమతాలకు అతీతంగా దేవుళ్ళ ప్రార్థనలో పాల్గొంటే మనసుకు చాలా తృప్తిగా ఉంటుంది అని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ మత పెద్దలు యువకులు, పెద్ద ఎత్తున పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. మరొక్కసారి నా గ్రామ ప్రజలకు మైనార్టీ సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు

# మృతిని కుటుంబానికి బియ్యం వితరణ.

మేకార్తి దినపత్రిక మార్చి 22 ఎల్లారెడ్డిపేట



ఎల్లారెడ్డిపేట మండల కేంద్రానికి చెందిన బాల మహేందర్ అనారోగ్యంతో గత కొద్దిరోజుల క్రితం మరణించగా నిరుపేద అయిన ఆయన కుటుంబ ఆర్థిక పరిస్థితి తెలుసుకున్న గొల్లపల్లికి చెందిన అమ్మ ఫౌండేషన్ అధ్యక్షులు ఆకుల మురళీమోహన్ 50 కిలోల బియ్యం వితరణ చేశారు. మృతినిభార్య సంధ్య,కూతురు సాయి ప్రణిత,కొడుకు వినయ్ లను ఓదార్చి ధైర్యం చెప్పారు. ఆయనతో పాటురాయిని సత్తవ్వ 2000 రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమములోపద్మశాలి సంఘం అధ్యక్షులు వనం రమేష్, గోషికశ్రీను, రాపెల్లిరమేష్ ఎడ్ల సందీప్ ,దాసు,సాయి, తేజ, లింగాలసందీప్, జీడిరమేష్, రోడ్డసతీష్, చందనంశివరామకృష్ణ, రామచంద్రము తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎనోష్ కుమార్ పుట్టినరోజు వేడుకలు: పాల్గొన్న సర్పంచ్ అమృత్

మేకార్తి దినపత్రిక





ఝరాసంగం మండలం బొప్పన్ పల్లి గ్రామానికి చెందిన ఎనోష్ కుమార్ పుట్టినరోజు వేడుకలు గురువారం రాత్రి అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా స్థానిక సర్పంచ్ అమృత్ గారు విచ్చేసి, ఎనోష్ కుమార్‌కు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. అనూష్ కుమార్ తన కుటుంబ సభ్యులు, స్నేహితులు మరియు గ్రామ పెద్దల సమక్షంలో కేక్ కట్ చేసి పుట్టినరోజు జరుపుకున్నారు. సర్పంచ్ ఆశీస్సులు: ఈ సందర్భంగా సర్పంచ్ అమృత్ గారు మాట్లాడుతూ. ఎనోష్ కుమార్ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. గ్రామస్తుల సందడి: ఈ వేడుకల్లో గ్రామస్తులు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఎనోష్ కుమార్‌కు కేక్ మిఠాయిలు పంపిణీ చేసి తమ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అమృత్‌తో పాటు గ్రామ ప్రముఖులు, వార్డు సభ్యులు, ఎనోష్ కుమార్ స్నేహితులు మరియు కుటుంబ సభ్యులు పాల్గొని వేడుకను విజయవంతం చేశారు.

# పలు శుభ కార్యక్రమాలు లో పాల్గొన్న బి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా నాయకులు సోయం వీరభద్రం

మేకార్తి దినపత్రిక



దమ్మపేట మండలం మెండివర్రే కాలనీ గ్రామం లో కొమ్మినపల్లి అవినీక ప్రసాద్ నిశ్చయ తాంబూలాల కార్యక్రమానికి హాజరు అయ్యి కాబోయే నూతన జంట నీ అక్షితలు వెసి ఆశీర్వధించిన అనంతరం ములకలపల్లి మండలం పాత జిన్నెలగూడెం గ్రామం లో మిడియం “సూర్యశీ( లెటు) – వెంకటమ్మ” దంపతుల కుమారుడు రాము –శ్రీలతల వివాహం కి హాజరు అయ్యి నూతన వధువరులను ఆశీర్వధించి,వివాహ శుభాకాంక్షలు తెలియజేసిన బి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా నాయకులు సోయం వీరభద్రం .ఈ కార్యక్రమం లో బి.ఆర్.ఎస్ నాయకులు బండి ప్రసాద్, మిడియం గోపాల్‌రావు,అశ్వరావుపేట నియోజకవర్గం యువనేత వాడే వీరస్వామి గార్లు పాల్గొన్నారు

# కుల మతాల కతీతంగా మతసామరస్యానికి ప్రతీక రంజాన్ - రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల

మేకార్తి దినపత్రిక

ముస్లిం సోదరులకు కొత్వాల ఈద్ ముబారక్ కుల మతాలకతీతంగా, మత సామరస్యానికి ప్రతీకగా ముస్లిం సోదరులు అత్యంత వేడుకగా జరుపుకునే పండుగ రంజాన్ అని రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. రంజాన్ పండుగ సందర్భంగా శనివారం పాల్వంచ పట్టణ పరిధి ఇందిరాకాలనీ లోని ఈద్గా వద్ద



ప్రార్ధనలు జరిపిన ముస్లిం సోదరులను కొత్వాల కలుసుకుని వారికి ఈద్ ముబారక్ తెలిపారు. ముస్లింలను ఆలింగనం చేసుకుని రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ అన్నీ కులాల, మతాల అభిమతం ఒక్కటేననీ, తోటివారికి సహకారం అందిచడమే అన్నారు.

ఈ కార్యక్రమంలో ముస్లిం మైనారిటీ నాయకులు ఎం.డి ఫయాజ్, ఎం.డి ఇబ్రహిం, మీరాసాబ్, షేక్ చాంద్ పాషా, మదార్, ఎస్. కె బాషా, షఫీ, జైనుల్లాబుద్దీన్, మండల, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న గౌడ్, నూకల రంగారావు, పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పైడిపల్లి మహేష్, గుండు రవి, ఉండేటి శాంతివర్ధన్, చిన్న పండు, వనమా సత్యనారాయణ, సందు ప్రభాకర్, బోశెట్టి సాంబయ్య, కొమరాజు విజయ్, ఓలపల్లి రాంబాబు, భరత్, చింతల చెరువు రమేష్, అజిత్, పాత పాల్వంచ ముస్లిం మైనారిటీ నాయకులు సయ్యద్ యాకుబ్, వజీర్, ఖుర్షీద్, సయ్యద్ కరీం, ఎస్ కే ఖాజామియా, ఎస్ కే యాకుబ్, షేక్ అజ్మత్ అలీ, యాకుబ్

# టైగర్ సఫారీ సందర్శకులకు కనిపించిన పెద్దపులి

**- నల్లమల అభయ అరణ్యంలో కనువిందు చేస్తున్న జంతుజాలం**

మేకార్తి దినపత్రిక



నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండలం టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ గా పిలవబడే నల్లమల అడవుల్లో ఉన్న జీవరాశులను మరియు ప్రకృతి అందాలను వీక్షించడానికి తెలంగాణ టూరిజం అటవీశాఖ వారు ఏర్పాటు చేసిన టైగర్ సఫారీ కి శనివారం ఉదయం గుండం ప్రాంతంలో పెద్దపులి కనిపించి సందర్శకులకు కనువిందు చేసింది. సెలవు దినం రోజు ప్రకృతి అందాలను వీక్షించడానికి వచ్చిన వారికి పెద్దపులి కనిపించడంతో పర్యాటకులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా పర్యాటకుల కోసం అప్పాపూర్ చౌరస్తా దగ్గర మహిళలకు బాత్రూమ్స్ సదుపాయం, మంచినీటి సదుపాయం మరియు వేయిటింగ్ హాల్ సౌకర్యం కల్పించాలని సందర్శకులు అటవీ శాఖ అధికారులను కోరుతున్నారు. సందర్శకులకు కావలసిన అన్ని ఏర్పాట్లు చేస్తే తెలంగాణ టూరిజన్నీ మరింత అభివృద్ధి చేయవచ్చు అని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.

# ఉగాది పురస్కారాలు పురస్కరించుకొని హైదరాబాదులో ప్రముఖ కమెడియన్ బాబు మోహన్ చేతులు మీదగా కళా రత్న అవార్డు అందుకున్న శ్రీ మణికంఠ నవయుగ కోలాటం గురువు మణికంఠ మాస్టర్

మేకార్తి దినపత్రిక

మెగా హెల్పింగ్ ఫౌండేషన్ తరపున శిరీషారెడ్డి ఆధ్వర్యంలో ఉగాది పురస్కారాలు శ్రీ మణికంఠ నవయుగ కోలాట భజన బృందాలు తరపున శ్రీ మణికంఠ మాస్టర్ టివి సినీ మూవీ ఆర్టిస్టులచే ముఖ్యంగా ప్రముఖ కామెడీయన్ అనేక చిత్రాలల్లో నటించిన శ్రీ బాబుమోహన్ చేతుల మీదుగా అందుకోవటం జరిగింది తెలుగు కళా రంగ సంస్కృతి సాహిత్య వైభవం వెల్లువిరిసేలా కోలాట కళా రంగంలో ముందు తరాల వారికి అందించేలా తెలంగాణ రాష్ట్ర రెండు తెలుగు రాష్ట్రాల స్థాయిలో అనేకమంది కళాకారులను తయారుచేస్తూ కళను మరుగున పడిపోతున్న కలను బతికించుకుంటూ ముందు తరాలకు అందిస్తూ కళా నృత్య ప్రదర్శనతో కళా రత్నాల సాంస్కృతిక సేవా సంస్థ మెగా హెల్పింగ్ ఫౌండేషన్ బిర్లా ఆడిటోరియం హైదరాబాద్ లో జరిగిన కార్యక్రమంలో ప్రతిష్టాత్మక సమావేశంలో మెగా హెల్పింగ్ ఫౌండేషన్ ఉగాది పురస్కారాలు కళా రత్న అవార్డు అందుకోవటం చాలా గొప్ప విషయంగా భావిస్తూ ఈ రెండు తృలుగు రాష్ట్రాల పరిధిలో సంస్కృతి సంప్రదాయ నృత్య ప్రదర్శనలు గావిస్తూ



మరుగున పడుతున్నాకళ ను అనేకమంది ఉత్తమ కళాకారులను తీర్చిదిద్దుతూ ఈ స్థాయికి ఎదగటం ముఖ్య అతిథులుగా హాజరైనటువంటి గొప్ప వారి చేతుల మీదుగా బాబు మోహన్ చేతుల మీదుగా అవార్డు అందుకోవటం గొప్ప విశేషంగా భావించడం జరుగింది సాంస్కృతిక సంప్రదాయ కాపాడుకుంటూ గొప్ప విధానంలో కళా నృత్య రంగంలో అనేకానేక అవార్డు లు అందుకోవడం విశేషం ఇంకా అనేకమంది కళాకారులను ముందుకు తీసుకెళ్లే ప్రయత్నం చేయాలని కోరుకుంటూ జానపద నవయుగ కోలాటం భజన బృందాల వ్యవస్థాపకులు వీరితో పాటు ప్రియ శిష్యుడు యన్ టి ఆర్ బాబు అలాగే సంతోష్ కుమార్ భరతనాట్యం లక్ష్మి మెదులగు వారు అవార్డు అందుకున్నారు

# రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి, ఇద్దరికీ తీవ్ర గాయాలు

**కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న అమ్రాబాద్ ఎస్ఐ హనుమంత్ రెడ్డి**

మేకార్తి దినపత్రిక



నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండలం లో జరిగిన రోడ్డు ప్రమాద ఘటనలో ముగ్గురు యువకులకు తీవ్ర గాయాలు కాగా చికిత్స నిమిత్తం అచ్చంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువచ్చే క్రమంలో చాంద్ పాషా అనే యువకుడు మరణించాడు. వివరాల్లోకి వెళితే అమ్రాబాద్ మండలం వెంకటేశ్వర్ల బావి గ్రామానికి చెందిన చాంద్ పాషా, పర్వతాలు, వెంకటేష్ ద్విచక్ర వాహనం పై సొంత గ్రామానికి వెళ్తుండగా మన్ననూరు నుండి అమ్రాబాద్ కు వస్తున్నటువంటి అయ్యవారిపల్లి గ్రామానికి చెందినవారి మారుతి కారు ఢీ కొట్టిందని తెలిపారు. వెంటనే 108 అంబులెన్స్ సహాయంతో అచ్చంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువచ్చే క్రమంలో చాంద్ పాషా అనే యువకుడు మరణించాడు. పర్వతాలు, వెంకటేష్ కు చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు. ఈ ఘటనపై అమ్రాబాద్ ఎస్ఐ హనుమంత్ రెడ్డి కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# జహీరాబాద్‌లో వైభవంగా ఈద్-ఉల్-ఫితర్ వేడుకలుపాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

మేకార్తి దినపత్రిక

పవిత్ర రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని జహీరాబాద్ పట్టణంలో శనివారం ఈద్–ఉల్–ఫితర్ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. స్థానిక ఈద్గా వద్ద ముస్లిం సోదరులు భారీ సంఖ్యలో చేరి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ వేడుకల్లో తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్. గిరిధర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొని ముస్లిం మైనారిటీ సోదరులకు పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ



సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. రంజాన్ పండుగ సమాజంలో సోదరభావాన్ని పెంపొందించాలని, అందరి జీవితాల్లో కొత్త ఉత్సాహాన్ని నింపాలని ఆకాంక్షించారు. ఆ అల్లాహ్ ఆశీస్సులు జహీరాబాద్ నియోజకవర్గ ప్రజలందరిపై ఉండాలని వారు మనస్ఫూర్తిగా ప్రార్థించారు. ప్రముఖుల పలకరింపు: అనంతరం, మాజీ టీజీఐడీసీ చైర్మన్ మహ్మద్ తన్వీర్ ని వారు మర్యాదపూర్వకంగా కలిసి ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. అలాగే పట్టణంలోని పలువురు ముస్లిం సోదరుల గృహాలకు వెళ్లి పండుగ ఆనందాన్ని పంచుకున్నారు. ఈ వేడుకల్లో ప్రజాప్రతినిధులు మరియు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు: మున్సిపల్ చైర్మన్: యునూస్ వైస్ చైర్మన్: శిరీష సురేందర్‌రెడ్డి యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షుడు: నాగిరెడ్డి డీసీసీ ఉపాధ్యక్షులు: ముల్తాని సీనియర్ నాయకులు: పట్లోళ్ళ శ్రీకాంత్‌రెడ్డి కౌన్సిలర్లు: ఖజామియా, అరుణ్‌కుమార్, జావిద్, జాఫర్, జహంగీర్, మహేష్ యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి: హర్షవర్ధన్‌రెడ్డి ఇతర నాయకులు: అశ్విన్ పాటిల్, మల్లికార్జున్, ప్రమోద్‌కుమార్, సందీప్‌కుమార్, పాండు యాదవ్, పవన్ తదితరులు.

# సంగారెడ్డి ప్రజలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన: ఎమ్మెల్యే చింత ప్రభాకర్

మేకార్తి దినపత్రిక



సంగారెడ్డి జిల్లా, నియోజకవర్గ ముస్లిం సోదరులు, సోదరీమణులకు పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా ఎమ్మెల్యే చింత ప్రభాకర్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఉపవాస దీక్షలు, ఆధ్యాత్మిక సాధనతో కూడిన రంజాన్ పర్వదినం సమాజంలో శాంతి, సౌహార్దం, సోదరభావాన్ని పెంపొందిస్తుందని ఆయన పేర్కొన్నారు. రంజాన్ మాసం మనలో సేవాభావాన్ని, పరస్పర సహకారాన్ని పెంపొందించే పవిత్రమైన కాలమని ఆయన అన్నారు. సమాజంలోని అన్ని వర్గాల ప్రజలు కలిసికట్టుగా పండుగను ఆనందంగా జరుపుకోవాలని, ప్రేమతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. రంజాన్ పర్వదినం ప్రతి ఇంటిలో ఆనందం, ఐశ్వర్యం, ఆరోగ్యాన్ని నింపాలని ఆకాంక్షించిన ఎమ్మెల్యే, సంగారెడ్డి ప్రజలందరికీ మరోసారి శుభాకాంక్షలు తెలియజేశారు. సమాజంలో ఐక్యత మరింత బలపడాలని ఆయన ఆకాంక్షించారు.

# మరోసారి భక్తి భావం చాటిన నీలం మధు. సొంత నిధులతో చిట్కుల్ లో రామ మందిర నిర్మాణం.

మేకార్తి దినపత్రిక

శాస్త్రోక్తంగా మొదలైన శ్రీ రామచంద్రస్వామి ప్రతిష్టా వేడుకలు. వేద మంత్రాలతో మార్మోగిన ఆలయ ప్రాంగణం. ధర్మ రక్షణే ధ్యేయంగా, భక్తి భావంతో మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి నీలం మధు ముదిరాజ్ శ్రీ రాముని ఆలయ నిర్మాణాన్ని చేపట్టారు. తన సొంత నిధులతో ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని చిట్కుల్ జిటిఎన్ కాలనీలో శ్రీ రామచంద్రస్వామి దేవాలయాన్ని నిర్మించారు. ఈ సందర్భంగా దేవాలయ విగ్రహ ప్రతిష్టా మహోత్సవాలు శనివారం అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. లోక కళ్యాణార్థం ఆయన చేపట్టిన ఈ శ్రీరామచంద్ర విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం వేద పండితుల మంత్రోచ్చారణల నడుమ వైభవంగా సాగింది. మొదటి రోజైన శనివారం నీలం మధు దంపతుల ఆధ్వర్యంలో ఉదయం 8:00 గంటలకు గోపూజ, మందిర ముఖ మండపంలో గణపతి పూజ, పుణ్యాహవాచనము నిర్వహించి, భక్తుల సమక్షంలో దీక్షాధారణ, రక్షాబంధన, యాగశాల సంస్కారము వంటి క్రతువులను వేద పండితులు శాస్త్రోక్తంగా పూర్తి చేశారు.



అఖండ దీపస్థాపన, వాస్తు మండపారాధనలతో ఆలయ ప్రాంగణం ముచ్చట గొలిపింది. సాయంత్రం వేళ ప్రతిష్టా మూర్తులకు పంచవింశతి (25) కలశ స్నపనం (బింబ శుద్ధి) నిర్వహించారు. అనంతరం మూర్తులకు దీక్షాధారణ, అంకురార్పణ, అగ్ని ప్రతిష్ట యాగ మండప దేవతా హవనములు జరిపారు. వాస్తు, నవగ్రహ, క్షేత్రపాల దేవతలకు హోమాలు నిర్వహించి పూర్ణాహుతి గావించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ చేపట్టారు. ఈ వేడుకల్లో చిట్కుల్ గ్రామంతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల నుండి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు ఈ కార్యక్రమంలో కాలనీవాసులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు..

# రోడ్డు పక్కన గుంత వాహనదారులకు చింత..

మేకార్తి దినపత్రిక

కామారెడ్డి జిల్లా డోంగ్లి మండల లింబూర్ గ్రామంలో ఎస్సీ కమిటీ హాల్ వద్ద ప్రధాన రోడ్డు పక్కన గుంత పడి ప్రమాదం పొంచి ఉన్నా అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదు. నిత్యం రద్దీగా ఉంటే ప్రాంతంలో రోడ్డు పక్కన గుంత ఉండడంతో ప్రమాదం జరుగుతున్న గాని అధికారులు పట్టించుకోవడం లేదు స్థానికులు ఆందోళన చెందుతున్నారు. గుంత బారీగా ఏర్పడినప్పటికీ అటువైపు వెళుతున్న అధికారులు మాత్రం చూసీ చూడనట్లుగా వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తున్నారు. ప్రజా ప్రతినిధులు ఉన్నప్పుడు గుంతను పూడ్చివేయాలని గ్రామప్రజలు వాహనదారులు పదేపదే అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన ప్రయోజనం లేకపోయిందన్నారు. ఈ సమస్యకు పరిష్కారం లభించడం లేదు రాత్రిపూట గుంత అని తెలువక పోవడం వల్ల వాహానాదారులు . ప్రమాదాలు గురవుతున్నారు, ఈ విషయంలో అధికారులు వెంటనే స్పందించి గొంతును పూడ్చివేసి చర్యలు తీసుకోవాలని లింబూర్ గ్రామ ప్రజలు కోరుతున్నారు.



# మాజీ మంత్రి జీవన్ రెడ్డికి బుజ్జగింపులు షురూ:

**- మాజీ మంత్రి మాజీ ఎమ్మెల్సీ తాటిపర్తి.జీవన్ రెడ్డి ఇంటికి చేరుకున్న మంత్రులు శ్రీధర్ బాబు, లక్ష్మణ్ కుమార్, చొప్పదండి ఎమ్మెల్యే కరీంనగర్ డీసీసీ అధ్యక్షుడు మేడిపల్లి సత్యం, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి:**

**- జీవన్ రెడ్డితో అల్పాహారం చేస్తూ ముచ్చటిస్తున్న మంత్రులు, నాయకులు:**

**- మీడియాను లోపలికి అనుమతించకుండా మంత్రుల రహస్య చర్చలు:**

మేకార్తి దినపత్రిక



జగిత్యాల జిల్లా కేంద్రంలో రాజకీయ పరిణామాలు ఆసక్తికరంగా మారాయి. మాజీ మంత్రి జీవన్ రెడ్డిని బుజ్జగించే ప్రయత్నాలు ప్రారంభమైనట్లు సమాచారం. ఈ నేపథ్యంలో రాష్ట్ర మంత్రులు రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చొప్పదండి ఎమ్మెల్యే కరీంనగర్ డిసిసి అధ్యక్షుడు మేడిపల్లి సత్యం సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి లు జీవన్ రెడ్డి నివాసానికి చేరుకుని కీలక చర్చలు జరిపారు.శనివారం ఉదయం మంత్రి శ్రీధర్ బాబు, మంత్రి లక్ష్మణ్ కుమార్, చొప్పదండి ఎమ్మెల్యే మరియు కరీంనగర్ డీసీసీ అధ్యక్షుడు మేడిపల్లి సత్యం, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి తదితరులు జీవన్ రెడ్డి ఇంటికి చేరుకున్నారు.జీవన్ రెడ్డితో కలిసి అల్పాహారం చేస్తూ మంత్రులు, నాయకులు కొంతసేపు ముచ్చటించినట్లు సమాచారం. పార్టీ పరిణామాలు, జగిత్యాల రాజకీయ పరిస్థితులు, భవిష్యత్ వ్యూహాలపై ఈ సమావేశంలో చర్చ జరిగినట్లు తెలుస్తోంది.అయితే ఈ సమావేశం పూర్తిగా రహస్యంగా సాగినట్లు సమాచారం. జీవన్ రెడ్డి ఇంటి వద్దకు చేరుకున్న మీడియా ప్రతినిధులను లోపలికి అనుమతించలేదు. మంత్రులు, ముఖ్య నాయకులు ఇంట్లోనే కూర్చుని రహస్యంగా చర్చలు జరిపినట్లు తెలుస్తోంది.ఈ భేటీతో జగిత్యాల రాజకీయాల్లో చర్చలు మరింత వేడెక్కాయి. జీవన్ రెడ్డి ఏ నిర్ణయం తీసుకుంటారు? ఈ పార్టీతోనే కొనసాగుతారా? లేక కొత్త రాజకీయ నిర్ణయం తీసుకుంటారా? అన్నది ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది
30

# జగిత్యాల పట్టణం లో పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా:

**మంచినీళ్ల బావి ఈద్గా మరియు కిల్ల జగిత్యాల జమ మసీద్ దగ్గర బి ఆర్ ఎస్ పార్టీ నాయకులతో కలిసి మైనార్టీ సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేసిన జిల్లా తొలి జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్**

మేకార్తి దినపత్రిక



జగిత్యాల పట్టణంలో పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా మంచినీళ్ళ బావి ఈద్గా మరియు ఖిల్లా జగిత్యాల జమ మసీదు దగ్గర బి ఆర్ ఎస్ పార్టీ నాయకులతో కలిసి మైనార్టీ సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేసిన జగిత్యాల జిల్లా తొలి జెడ్పి మాజీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ ఈ సందర్భంగా దావ వసంత మాట్లాడుతూ పవిత్రమైన రంజాన్ మాసంలో నెల రోజుల పాటు కఠిన ఉపవాస దీక్షలు, క్రమశిక్షణ, ప్రార్థనలతో గడిపిన ముస్లిం సోదర సోదరీమణులందరు కూడా నేడు 'ఈద్-ఉల్-ఫితర్' పండుగను అత్యంత భక్తి శ్రద్ధలతో సంతోషంగా జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటు గత పది సంవత్సరాల్లో బి ఆర్ ఎస్ పార్టీ హయంలో కేసీఆర్ మైనార్టీ లకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేశారని అన్నారు.ఆ అల్లాహ్ అందరి జీవితాలలో ఆనందం,ఆరోగ్యం,ఐశ్వర్యం ప్రసాదించాలని కోరుకుంటూ అందరికీ రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో పట్టణ కౌన్సిలర్ హరీష్ టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మైనార్టీ సోదరులు తదితరులు పాల్గొన్నారు.

# డిసిసి జిల్లా ప్రధాన కార్యదర్శిగా బల్మూరు మండల అధ్యక్షుడు వెంకట్ రెడ్డి

**శాలువాతో సన్మానం చేసిన బాణాల సర్పంచ్ దేశ్యా నాయక్, కాంగ్రెస్ నాయకులు**



మేకార్తి దినపత్రిక

నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గ బల్మూరు మండల అధ్యక్షుడు వెంకట్ రెడ్డి డిసిసి జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమితులయ్యారు. ఉగాది పండుగ సందర్భంగా టిపిసిసి ఈ నూతన జాబితాను విడుదల చేసింది. నా మీద నమ్మకంతో జిల్లా ప్రధాన కార్యదర్శి నియమాకానికి సహకరించిన అధిష్టానానికి వెంకట్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని ఆయన ధీమా వ్యక్తం చేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమితులైనందుకు బాణాల సర్పంచ్ దేశ్యా నాయక్ మరియు కాంగ్రెస్ యూత్ ఉపాధ్యక్షులు తగురం మహేష్, అంకాలు, దశరథం శాలువాతో సన్మానించి అభినందించారు. తమ మండల అధ్యక్షునికి జిల్లాస్థాయి బాధ్యతను అప్పజెప్పినందుకు స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ కృతజ్ఞతలు తెలిపారు.

# ఝురాసంగం మండలంలో మరియు వివిధ గ్రామాలలో మిన్నంటిన రంజాన్ సంబరాలు

మేకార్తి దినపత్రిక



ఝురాసంగం మండల కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లో రంజాన్ (ఈద్-ఉల్-ఫితర్) పండుగ వేడుకలు అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో జరిగాయి. నెల రోజుల పాటు క్రమశిక్షణతో కూడిన ఉపవాస దీక్షలను విరమించి, ముస్లిం సోదరులు ఈద్గాల వద్ద సామూహిక ప్రార్థనలు నిర్వహించారు. ?ప్రజాప్రతినిధుల భాగస్వామ్యం ఈ వేడుకల్లో స్థానిక ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఆయా గ్రామాల్లో జరిగిన ప్రార్థనా కార్యక్రమాల్లో:?సర్పంచులు: గ్రామాల ప్రథమ పౌరులు పాల్గొని పండుగ ఏర్పాట్లను పర్యవేక్షించడమే కాకుండా, ముస్లిం సోదరులతో కలిసి ఆనందాన్ని పంచుకున్నారు. ?మాజీ ఎంపిటిసిలు ఢ వార్డు సభ్యులు: ప్రస్తుత మరియు మాజీ ప్రజాప్రతినిధులు ఈ వేడుకల్లో పాల్గొని కులమతాలకు అతీతంగా సోదరభావాన్ని చాటారు.? హిందూ-ముస్లిం సోదరులు ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకుంటూ ?ఆధ్యాత్మిక వాతావరణం ?ముస్లిం సోదరులు ఉదయాన్నే కొత్త దుస్తులు ధరించి, అత్తరు పూసుకుని ఈద్గాలకు చేరుకున్నారు. ఇమామ్‌లు చదివిన ఖురాన్ పఠనాన్ని వింటూ లోక కల్యాణం కోసం, దేశం సుభిక్షంగా ఉండాలని అల్లాను వేడుకున్నారు. ప్రార్థనల అనంతరం ఒకరినొకరు ఆలింగనం చేసుకుని 'ఈద్ ముబారక్' చెప్పుకోవడం పండుగలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

# ఆయిల్ పామ్ కర్మాగార ప్రారంభోత్సవ వేడుకలకు వెళ్లిన యాడారం క్లస్టర్ రైతులు

మేకార్తి దినపత్రిక



కామారెడ్డి జిల్లా బీబీపేట్ మండలం యాడారం క్లస్టర్ పరిధిలోని రైతులు రైతు ఉత్సవాలలో భాగంగా సిద్దిపేట జిల్లా నర్మెట్ట గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేయబడిన ఆయిల్ పామ్ కర్మాగారాన్ని చూడటానికి మరియు రైతులకు ఆయిల్ పామ్ పంట సాగు పై అవగాహన పెంచుకోవడానికి యాడారం గ్రామపంచాయతీ నుండి ప్రత్యేక బస్సులో తరలి వెళ్లడం జరిగింది. ఈ కార్యక్రమంలో యాడారం శివరాంరెడ్డిపల్లి ,కోనాపూర్, మల్కాపూర్ , తుజాల్‌పూర్ రైతులు మరియు ఏ ఈ ఓ సంతోష్ పాల్గొన్నారు.

# దేశంలోనే అమ్రాబాద్ అతిపెద్ద టైగర్ రిజర్వ్.... పులుల సంఖ్య గణనీయం

**- జంతువుల వేటను అరికట్టేందుకు రేడియో ఫ్రీక్వెన్సీ తో కెమెరాలు**

మేకార్తి దినపత్రిక



తెలంగాణలోని అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండలం నల్లమల అడవులు వన్నె ప్రాణులతో కళకళలాడుతున్నాయి. దేశంలోనే అతిపెద్ద టైగర్ రిజర్వుల్లో ఒకటైన అమ్రాబాద్ లో పెద్ద పులుల సంఖ్య రోజురోజుకి గణనీయంగా పెరుగుతుంది. 2018లో 12 పులులు ఉండగా 2024 -2025 నాటికి 36 కు చేరుకుంది. నల్లమల్ల అడవుల్లో సుమారు 200 పులులు స్వేచ్ఛగా తిరిగేందుకు అనువైన వాతావరణం ఉందని అటవీశాఖ అధికారులు తెలిపారు. అదేవిధంగా ఈ మధ్యకాలంలో జంతువుల వేటను అరికట్టేందుకు అటవీశాఖ అధికారులు రేడియో ఫ్రీక్వెన్సీ తో పనిచేసేటటువంటి ఆధ్యాత్మిక కేమోరాలతో నిఘా పెంచారు. నేడు ప్రపంచ అటవీ దినోత్సవం సందర్భంగా అటవీ అధికారులు మొత్తం ఈ దినోత్సవాన్ని అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. రైతు ఉత్సవాలు..

# నేడు సాయిపెట్ గ్రామంలో గ్రామ సభపలు అభివృద్ధి పనులకు శ్రీకారం

మేకార్తి దినపత్రిక



ఆందోల్ నియోజకవర్గం వట్టుపల్లి మండల్ సాయిపెట్ గ్రామంలో నేడు గ్రామసభ నిర్వహించారు ఈ కార్యక్రమంలో నూతన సిసి రోడ్లు మురికి కాలువలు మరియు డ్రైనేజ్ లాంటి పనులపై చర్చించారు... ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఆలూరి సంతోష ఢ ఆంజనేయులు... మాట్లాడుతూ మన గ్రామం కోసం ఎల్లవేళలా కృషి చేస్తామని మన గ్రామ అభివృద్ధి లక్ష్యంగా నేను ముందుకొచ్చానని ... ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సామల మీనా ఢ చంద్రశేఖర్ మాట్లాడుతూ.. గ్రామ అభివృద్ధి లక్ష్యంగా మేము పనిచేస్తామని తెలిపారు.... ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్లు మరియు గ్రామ పెద్దలు మరియు యూత్ పాల్గొన్నారు ....

# జల్లి గ్రామ రంజాన్ పండుగ నమాజ్ వేడుకలో సిఐ, ఎస్ఐ

మేకార్తి దినపత్రిక



చెనరావుపేట మండలం జల్లి గ్రామంలో రంజాన్ పండుగ సందర్భంగా నెక్కొండ సిఐ శ్రీనివాస్ చెన్నారావుపేట ఎస్సై రాజేష్ రెడ్డి పోలీసు సిబ్బందితో పాల్గొని ప్రజలతో కలిసి వేడుకలు జరుపుకున్నారు.సామాజిక ఐక్యతకు నిదర్శనంగా నిలిచింది. ముస్లిం సోదరులకు హృదయపూర్వకంగా ఈద్ ముబారక్ శుభాకాంక్షలు తెలిపారు. రంజాన్ పండుగ మానవాళికి శాంతి, ప్రేమ, త్యాగం వంటి గొప్ప విలువలను తెలియజేస్తుందని పేర్కొన్నారు. ముస్లిం సోదరులు నెల రోజులపాటు భక్తిశ్రద్ధలతో ఆచరించే ఉపవాస దీక్షలు సమాజంలో క్రమశిక్షణను పెంపొందించడమే కాకుండా పేదలకు చేసే దానధర్మాలు సామాజిక సమానత్వాన్ని బలపరస్తాయని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ నాయకత్వంలో మతసామరస్యం బలంగా కొనసాగుతుందని ప్రజలంతా ఐక్యంగా పండుగలను జరుపుకోవాలని సిఐ ఎస్ఐ కోరారు. సమాజంలో శాంతి సౌభాగ్యాలు నెలకొనాలని అల్లాహ్ ను ప్రార్థిస్తున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో ముస్లిం కుల పెద్దమనిషి మొహమ్మద్ రఫీ కులస్తులు సలీం యాకుబ్ పాషా సుభాన్ నిజాముద్దీన్ యాసీన్ రియాజ్ సైఫుల్లా సాబీర్ సాధిక్ అజీమ్ పాల్గోన్నారు.

# గోవాలో బోద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డికి ఘనంగా సన్మానం




మేకార్తి దినపత్రిక

శ్రీ పరాభవ నామ సంవత్సర తెలుగు సంవత్సరాది ఉగాది పర్వదిన సందర్భాన్ని పురస్కరించుకొని గోవా ఆంధ్ర సంఘం తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి బోద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని ఘనంగా సన్మానించింది. గోవా రాజధాని పనాజీ కళా అకాడమీలో జరిగిన ఉగాది ఉత్సవాల్లో ఆయనను పనాజీ ఆంధ్ర సంఘం అధ్యక్షులు ఈశ్వర ప్రసాద్ బొకే అందజేసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ గోవా రాష్ట్రంలోని తెలుగు ప్రజలందరికీ ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఏకులపోతమ్మ తల్లి ఆలయ చైర్మన్ గా దొడ్డ నరేష్

మేకార్తి దినపత్రిక



దమ్మపేట మండలం మొద్దులగూడెం గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీశ్రీశ్రీ ఏ కులపోతమ్మ తల్లి ఆలయ కమిటీ చైర్మన్ గా మరోసారి దొడ్డ నరేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా దొడ్డ నరేష్ మాట్లాడుతూ ఆలయ అభివృద్ధి కోసం తాను కృషి చేస్తానన్నారు .అలాగే వచ్చే తిరునాళ్ల లోపు కళ్యాణ మండపం పూర్తి చేస్తానని తెలియజేశారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా సౌకర్యాలు ఏర్పాటు చేస్తా అన్నారు చైర్మన్ గా ఎన్నుకున్న ఆలయ కమిటీ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హుండీ పాట నిర్వహించగా 320000 రూపాయలకు చైర్మన్ గా ఎన్నికైన దొడ్డా నరేష్ పాడటం జరిగింది.. ఆలయ చైర్మన్ గా ఎన్నుకున్నందుకు కమిటీ సభ్యులకు, గ్రామ ప్రజలకు ఏకుల పోతమ్మతల్లి భక్తులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# మా అనాధ వృద్ధాశ్రమంలో వృద్ధులకు పండ్లు బ్రెడ్లు పంపిణీ

**- కొత్తపల్లి గ్రామంలో సిమెంట్ బెంచీల వితరణ**

**- మోకు దెబ్బ జిల్లా అధ్యక్షుడు లచ్చులాగారి శ్రీనివాస్ గౌడ్**

మేకార్తి దినపత్రిక



గంభీరావుపేట మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన సిరిసిల్ల జిల్లా మోకు దెబ్బ గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు లచ్చులాగారి శ్రీనివాస్ గౌడ్ జన్మదిన పురస్కరించుకొని శనివారం రోజున గంభీరావుపేట మండల కేంద్రంలోని మా అనాధ వృద్ధ ఆశ్రమంలో వృద్ధులకు పండ్లు బ్రెడ్లు పంపిణీ చేశారు. మరియు కొత్తపెల్లి గ్రామంలోని వివిధ దేవాలయాల వద్ద మరియు బస్టాండ్ వద్ద ఎనిమిది సిమెంటు కుర్చీలను సమకూర్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా బీజేవైఎం ఉపాధ్యక్షుడు పెద్దూరి పర్శా గౌడ్ దేవగౌడ్ రాజు తో పాటు పలువురు గౌడ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

PRINTED,PUBLISHED & OWNED BY MEKARTHI SRINIVAS, Printed at SUNDAY PRINTING PRESS, H.No. 3-4297, SARASWATHI COMPLEX,SVN COLONY GUNTUR,ANDHRA PRADESH-522006.& Published from H.No. 12-166, RAJIV NAGAR,MUSTABAD, RAJANNA SIRICILLA DISTRICT-505404 TELANAGNA,.
RNI No.TGTEL /25/A2356,Editor : MEKARTHI SRINIVAS, Cell: 9014726022.e-mail: MEKARTHI DINAPATRIKA@gmail.com